స్థాపితము 1926 రిజిస్టర్ నెం. ఎ.

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 15 సంచిక 87 | హైదరాబాద్ సోమవారం 2-4-1962 | 4 పేజీలు 7 నయాపైసలు

ఏప్రిల్ 18న పి.సి.సి. నూతనాధ్యక్షునిఎన్నిక

హైదరాబాదు, ఏప్రిల్ 1: రాష్ట్రమంత్రిగా నియమింపబడినందున పి.సి.సి. అధ్యక్షపదవికి రాజీనామా ఇచ్చిన శ్రీ ఎం. వల్లంరాజు స్థానే నూతనాధ్యక్షుని ఎన్నుకొనేందుకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘం ఏప్రిల్ 18న సమావేశమౌతుంది. పి.సి.సి. కార్యవర్గ సమావేశం నేడు జరిగినప్పుడు శ్రీ వల్లంరాజు తన రాజీనామాను అందజేశారు ఇటీవలి ఎన్నికలలో అధికార కాంగ్రెసు అభ్యర్థులకు వ్యతిరేకంగా పనిచేసిన కాంగ్రెసు వారిని గురించి 200 ఫిర్యాదులు కార్యవర్గం పరిశీలించి దర్యాప్తు చేసి నివేదికలు పంపేందుకై ఆయా డి-సి-సి-లకు వాటిని పంపింది.

సైన్యంలో ఆంధ్ర పటాలానికై అభ్యర్థన

హైదరాబాద్, ఏప్రిల్ 1

సైనిక విభాగంలో ఆంధ్ర పటాలం అంటూ ఒకటి ఏర్పాటు చేయాల్సిందిగా నేడు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి రక్షణ మంత్రి శ్రీ కృష్ణ మీనన్‌ను కోరారు. అనేక రాష్ట్రాల పేర్లతో పటాలాలున్నాయి ఆంధ్రులు సంఖ్యలోగాని పౌరుషంలోగాని సైన్యమందు గమనీయ స్థాయిలోనే ఉన్నారు కాబట్టి ఆంధ్ర పటాలం ఏర్పడవచ్చునని సూచించారు. శ్రీ మీనన్ ఇలా రాష్ట్రాలకు పేర్లేరు పటాలాలు ఉండడం మంచిదే నంటూ ఒకవేళ ఆంధ్ర పటాలం ఏర్పాటైతే నాగకొండలకు పంపిస్తాం అని చమత్కరించారు.

పరిశోధనా రంగంలో కూడా సమగ్రత సాధించుకోడం మంచిది

1964 జులైవరకూ పంచాయతుల ఎన్నికలు వాయిదా

రాష్ట్ర శాసనసభలో బిల్లు ఆమోదం: ఉగాది శుభాకాంక్షలతో సమావేశాలు వాయిదా

హైదరాబాద్, ఏప్రిల్ 1

ఆంధ్రప్రదేశ్ గ్రామపంచాయతుల సవరణ బిల్లును ఆమోదించిన అనంతరం నేడు ఆంధ్రప్రదేశ్ శాసనసభ కాలనిర్ణయం లేకుండా వాయిదా పడింది. స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి సభా కార్యక్రమ నిర్వహణలో సహకరించినందుకు సభ్యులకు ధన్యవాదాలర్పించి ఉగాది శుభాకాంక్షలందజేశారు.

ఆమోదించబడిన బిల్లు ప్రకారం ఆంధ్ర ప్రాంతంలో గ్రామ పంచాయతుల కాలవ్యవధి 1964 జులైవరకు పొడిగించబడింది. ఈలోగా రాష్ట్రమంతటా పంచాయతుల ఎన్నికలకు ఒకే పద్ధతి అమరించేట్లు సమగ్ర శాసనం తయారు చేయడానికి ప్రభుత్వం పూనుకోగలదు.

ఈ సమగ్ర శాసనం జూన్ వాటికి సిద్ధంకాగలదని నేడు బిల్లును ప్రవేశపెడుతూ పంచాయత్ రాజ్ మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి చెప్పారు జిల్లా పరిషత్తులు, పంచాయతి సమితులు, పంచాయతుల నిర్వహణ ద్వారా ఈ రెండేళ్ళలో కలిగిన అనుభవాలను పురస్కరించుకొని సమగ్ర శాసనం తయారు చేయబడుతుందని డా॥ చెన్నారెడ్డి అన్నారు. సభవారు కాలించిన సూచనలు కూడా దృష్టిలో ఉంచుకోబడుతాయన్నారు-

ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. సుందరయ్య ప్రస్తుత చట్టంక్రింద ఎన్నికలు జరిపించి లాభంలేదు కాబట్టి ప్రస్తుత బిల్లును బలపరుస్తున్నానని తయారుకామన్న సమగ్ర శాసనం పూర్తిగా ప్రజాస్వామ్య శీలం కలిగి ఉంటుందని ఆశిస్తున్నానని అన్నారు. 1964 జులైవరకూ పంచాయతి ఎన్నికల్ని వాయిదా వేయడానికి ప్రభుత్వం పూనుకోడం వాటిపై తమ అధికారాన్ని నిలుపుకోడానికేనని శ్రీ తెన్నేటి విశ్వనాథం విమర్శించారు.

పలువురు సభ్యులు బిల్లుపై చర్చలో పాల్గొని జిల్లా పరిషత్తులకు ప్రత్యక్ష ఎన్నికలు ఉండాలనీ, పంచాయతులకు సమితులకు విస్తృతాధికారాలివ్వాలనీ, రాష్ట్ర ప్రభుత్వం వీటికి ఉదారంగా ఆర్థిక సహాయం చేయాలనీ కోరారు.

అంతకుమునుపు నేడు ప్రశ్నోత్తరాల సమయంలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఒక ప్రశ్నకు జవాబుగా విద్యా స్కాలర్ షిప్పులకై పెట్టుకోబడిన హరిజన, గిరిజన, వెనుకబడిన తరగతుల వారి దరఖాస్తులు 5 వేల వరకు ప్రభుత్వావర్డ్ అపరిష్కృతంగా పడిఉన్నట్లు తెలిపారు.

మరో ప్రశ్నకాయన జవాబిస్తూ నరీజలాల వివాదం సందర్భంగా తాను ముఖ్యమంత్రుల సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్వడిన అభిప్రాయాన్ని ఖండించారు.

...—

డచ్ అధీనం నుండి వెయిజియో ద్వీపం విముక్తి

జకార్తా, ఏప్రిల్ 1

డచ్ అధీనంలో నున్న పశ్చిమ ఇరియన్ పశ్చిమ భాగమందలి వెయిజియో ద్వీపము డచ్‌నుండి విముక్తి పొందిందని నేడు జకార్తా రేడియో వ్యాకటించింది.

ఈమధ్య డచ్ సైనికులు, ఇండోనీషియా వాలంటీర్లు వెయిజియో పరస్పరం కాల్పులు జరుపుకోగా ఒక ఇండోనేషియా వాలంటీర్ చనిపోయాడని డచ్ ప్రకటించి యుండెను. వెయిజియో ద్వీపము డచ్ ప్రభుత్వాన్ని వ్యతిరేకించిన ప్రజల హస్తగతమయిందని, యీ మధ్య ఘర్షణలందు పాల్గొన్న ప్రజల పైనికులను డచ్ వెనకకు తరలించలేకపోయిందని డచ్ రేడియో పేర్కొన్నది.

శుక్రగ్రహం మీద ఉష్ణోగ్రత 300 డిగ్రీలు

మాస్కో, ఏప్రిల్ 1

శుక్రగ్రహం ఉపరితలంమీద ఉష్ణోగ్రత 300 డిగ్రీలు సెంటిగ్రేడ్ ఉందని కాగా అక్కడ ఎలాంటి ప్రాణి కోటిలేదనడానికి ఇదో నిదర్శనమనీ కజక స్థాన్‌లోని అలం అటా వేధశాల నిపుణుడు వాసిలీ ఫెసెంకోవ్ అన్నాడు. చాచావు మూడు పాళ్ళ గ్రహాలమీద వాతావరణం కొన్ని పులుసు వాయువులో కూడి ఉందనీ అందువల్ల జీవజాలం ఉండేఅవకాశంలేదనీ కూడా ఆతడన్నాడు.

—

అంతరిక్ష పరిశోధన

రష్యా అమెరికా ప్రాథమిక చర్చలు పూర్తి

వాషింగ్టన్, ఏప్రిల్ 1

అంతరిక్ష పరిశోధనలకు అమెరికా రష్యాదేశాలు పరస్పర సహకారంతో కృషి చేయుటకు రెండుదేశాల ప్రతినిధులమధ్య జరిగిన ప్రాథమిక చర్చలు పూర్తయినవని రష్యా-అమెరికా ప్రతినిధులు ప్రకటించారు. ప్రకటనపై రష్యా వైపున డా॥ అనాటోలి బ్లాగోనరావోవ్, అమెరికా వైపున డా॥ జెరోమ్ బి. వీజనర్ సంతకాలు చేశారు విస్తృతచర్చలకు ఏప్రిల్ లో వాషింగ్టన్ లో సైన్సులేక మేలోమాస్కోలో నైనా సమావేశమౌటకు అంగీకారం కుదిరింది.

ఆదిలాబాద్ అసిఫాబాదుల్లో కలప ఫ్యాక్టరీలు

ఈ యేడాది ఏర్పాటుకానున్నట్లు జిల్లా పరిషత్తు సమావేశంలో వెల్లడి

(మా ప్రత్యేక విలేఖరి)

ఆదిలాబాద్, ఏప్రిల్ 1

ఈమధ్య జరిగిన ఆదిలాబాద్ జిల్లా పరిషత్తు సమావేశమునకు పరిషత్తు అధ్యక్షులు శ్రీ రంగారావు పల్సీకర్ అధ్యక్షత వహించారు.

ఈ సమావేశములో అసిఫాబాద్ సమితి అధ్యక్షులు శ్రీ అన్నారావు ప్రసంగిస్తూ యీ ప్రాంతానికి ఒక ఫర్నిచర్ ఫ్యాక్టరీ కావలయునని, నిరుద్యోగ సమస్య నిర్మూలించుటకు తగు పథకాలను ఏర్పాటు చేయవలయునని, వ్యవసాయాభివృద్ధికి క్రొత్త పద్ధతులను ప్రవేశపెట్టవలయునని పేర్కొన్నారు. శ్రీ బాబురావు జిల్లాలో పాలిటెక్నిక్ కాలేజీ ముఖ్యమని సమావేశములో సూచించారు.

జిల్లా అసిస్టెంట్ పారిశ్రామిక డైరెక్టర్ 1962-63 లో ఆదిలాబాదులో టింబర్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయనున్నామనీ, అసిఫాబాద్ లో మరొక టింబర్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయుటకు పారిశ్రామిక పథకములో తలపెట్టబడిందనీ చెప్పారు.

సహకార సంఘాల రిజిస్ట్రార్ సహకార వర్ధతిపైన చేత మిల్లును ఏర్పాటు చేయుటకు దాదాపు 40 లక్షల రూపాయలు కావలయునని. తమిల్లును రిజిస్ట్రేషన్ చేయుటకు 10 లక్షల రూపాయలు కావలయునని పేర్కొన్నారు.

జిల్లాపరిషత్తు ఆధ్వర్యమున పశ్చిమ గోదావరి పర్యటనకు 80 మంది రైతులను విజ్ఞానయాత్రకు పంపుటకు తీర్మానించబడింది.

బోధ్ సమితి అధ్యక్షులు సమితి వ్యవసాయ అభివృద్ధి పథకాలకు తగు సహాయము ఉండడంలేదని చెప్పారు.

తెలంగాణ రీజినల్ కమిటీ చేరోడ్ల విషయము మంజూరయిన డబ్బును ఆమోదించారు

స్పీకర్ శ్రీ కాళేశ్వర్ రావు, శ్రీ ఆర్. నర్సింహారెడ్డి మరణించినందుకు జిల్లా పరిషత్తు సంతాపము వెల్లడించింది

.....

రాజ్‌కోట్ జిల్లాలో 20 సహకార సేద్య సంఘాలు

శివ ప్రణాళికలో నెలకొల్పుటకు యత్నాలు

రాజ్‌కోట్, ఏప్రిల్ 1

శివ ప్రణాళిక కాలంలో రాజ్‌కోట్ జిల్లాలో 4 వేల మోకరాల భూమికి 20 సహకార సేద్య సంఘాలు నెలకొల్పబడును. సహకార సంఘాలకు ఋణాలిచ్చేందుకై 1.60 లక్షలు, సబ్సిడీలకు రు. 44 వేలు. వాటా ధనానికి 32 800 కేటాయించ బడినవి. యిందు నిమిత్తం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా సహకార సేద్య కమిటీ ఏర్పాటు చేయబడింది.

...—

శ్రీ శ్రీ ప్రకాశకు వీడ్కోలు సన్మానం

బొంబాయి, ఏప్రిల్ 1

వచ్చేనెలలో పదవీ విరమణ చేయనున్న మహారాష్ట్ర గవర్నర్ శ్రీ శ్రీప్రకాశ గౌరవార్థం నిన్న రాత్రి (యిక్కడ) శివాజీ పార్కులో జరిగిన వీడ్కోలు సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చ్యవన్ అధ్యక్షత వహిస్తూ యీ సభా దృశ్యాన్ని ఒక అపూర్వ సన్నివేశంగా వర్ణించారు. గవర్నర్ శ్రీ శ్రీప్రకాశకు నగరంలోని వివిధ సంస్థల తరపున యీ దిగువ 10 భాషలలో వీడ్కోలు పత్రాలు సమర్పించబడ్డాయి. అవి హిందీ, ఇంగ్లీషు, గుజరాతీ, సంస్కృతం, కన్నడం, పంజాబీ, అరబ్బీ, మరాటీ, తమిళం, ఉర్దూభాషలు.

గ్రామ ఘర్షణల్లో 9 గురి మృతి

కలకత్తా, ఏప్రిల్, 1

మాల్దాజిల్లా గాజోల్ పోలీస్ స్టేషన్ ప్రాంతమందలి ఒక గ్రామంలోమార్చి 23న రెండు వర్గాలమధ్య జరిగిన ఘర్షణలో 9 గురుమరణించారని 11గురు గాయపడ్డారని పశ్చిమబెంగాలు హోం మంత్రి నిన్న శాసనసభలో చెప్పారు. ఈ సందర్భంగా 80 మందిని అరెస్టు చేశారట.

.....

ఫ్లారిడాకు తుఫాను తాకిడి

18 గురి మృతి, 50 మందికి గాయాలు

మియామీ ఫ్లారిడా, ఏప్రిల్ 1

ఫ్లారిడా నగరంపై నిన్న తుఫాను వీచి 18 గురు చనిపోయారు. 50 మందికి గాయాలు తగిలాయి. పెక్కు గృహాలు నేలమట్టమయ్యాయి.

సహాయపడే దేశాలెప్పుడెలా మార్తాయోనని శ్రీ కృష్ణమీనన్

చంద్రాయణ గుట్ట వద్ద ఎలక్ట్రానిక్స్ పరిశోధనశాలప్రారంభోత్సవం

ఆంధ్రప్రదేశ్‌లో ఇంకా ఇటువంటి సంస్థలు ఏర్పడ గలవని ఆశాభావం

హైదరాబాద్, ఏప్రిల్ 1

చిన్న వస్తువులకు పెద్ద వస్తువులకూ అన్నింటికీ భారతదేశం విదేశాలమీద ఆధారపడజాలదు. సొంత కృషితో మన అవసరాలు మనం తీర్చుకోవాలి. యంత్రాల భాగాలనేకం మనమే తయారుచేసుకొని ఇక్కడే యంత్రాల్ని కూర్చుకొనే స్థితికి వచ్చాం. ఎప్పుడేదేశం మనకు సప్లయిలు ఆపివేశామంటుందో మనకు తెలియదు. ఈ పరిస్థితుల్లో పరిశోధనకు ప్రాముఖ్యం హెచ్చుగా ఉంది. పరిశోధనలద్వారా నూతనముగా అనుకోని సమస్యల్ని గుర్తెరుగుతాం" అని భారత రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణ మీనన్ నేడన్నారు.

ఈ సాయంత్రం శ్రీ మీనన్ హైద్రాబాద్ శివార్లలోని చంద్రాయణగుట్ట సమీపాన రక్షణశాఖ ఆధ్వర్యాన ఎలక్ట్రానిక్స్ పరిశోధన కేంద్రానికి ప్రారంభోత్సవం జరిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇటువంటి పరిశోధనశాల ఏర్పాటుకావడం ఇదే ప్రథమం. రక్షణ శాఖకు అవసరమయ్యే ఎలక్ట్రానిక్స్ పరికరాల అభివృద్ధికి డిజైనింగ్‌కుఅనువైన పరిశోధనలు యీ కేంద్రంలో నిర్వహించబడుతాయి. ఈపరిశోధనశాల రక్షణశాఖశాస్త్రీయసలహాదారు డా॥ ఎస్. భగవంతం ఆధ్వర్యానగల రక్షణశాఖ పరిశోధన-అభివృద్ధి వ్యవహారాల సంస్థకుచెందిన ఎలక్ట్రానిక్స్ విభాగంలోనిరిగానిర్వహించబడుతుంది

నేటి సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ పరిశోధనశాల ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటైనందుకు రాష్ట్ర ప్రజలంతో సంతసిస్తున్నారనీ. ఇంకా ఇటువంటి సంస్థలు ముమ్ముందు రాష్ట్రములో చోటు చూసుకోగలవని ఆశిస్తున్నాననీ ఆయన అన్నారు. చెన్నా లతీప్రాధాన్యంపూర్వకాలంలోకూడా గమనింపబడిన దేననీ, కౌరవులకన్న పాండవులు సంఖ్యలో అతితక్కువగా ఉన్నప్పటికీ వారి చెక్కలాతకల్ విజయాలు ఆధారంగా ప్రాధాన్య స్థాయిని సాధించుకొని ఆమేయాస్థానాలను స్వాధీనపరుచుకొని ఉన్నారనీ శ్రీ సంజీవరెడ్డి పేర్కొన్నారు

బొంబాయి ఎన్నికలలో భారీ మెజార్టీతో గెలుపొందినందుకు శ్రీ మీనన్‌కు శ్రీ సంజీవరెడ్డి శుభాభినందనలు తెలిపారు.

డా॥ ఎస్. భగవంతం స్వాగతోపన్యాసమిస్తూ విశాల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇటువంటి లేబరేటరీ ప్రథమంగా స్థాపించబడుతున్న ఉత్సవానికొక ప్రాముఖ్యం ఉందనీ, యీ రాష్ట్రంలో ముమ్ముందు స్థాపించబడగల లేబరేటరీలకిది నాంది కాగలదనీ ఆశించారు.

దైనందిన జీవితంలో సైన్స్ ప్రాధాన్యం హెచ్చిందనీ కాగా అన్నిరకాల పనులలోనూ గొప్ప జాగ్రత్త పరిశోధన అవసరమవుతున్నదనీ దేశ రక్షణ వ్యవస్థకూడా అత్యున్నత సామర్థ్యం కలది కావాలంటే పరిశోధనా సంస్థలు అధికం కావాలనీ డా॥ భగవంతం అన్నారు.

రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణ మీనన్ తన ప్రసంగంలో ఎలక్ట్రానిక్ పరికరాలు దేశాభివృద్ధికి ఎంతో ఉపకరిస్తాయనీ అన్ని పరిశోధన సంస్థల్ని రక్షణశాఖ గుప్పిట్లో ఉంచుకోవలసే ఉద్దేశంతో కాక రక్షణశాఖకూ దేశానికూడా ప్రయోజనకరమైన అవసరాల దూరదృష్టితో ఎలక్ట్రానిక్స్ లేబరేటరీలు ఏర్పాటవుతున్నాయనీ చెప్పారు. కేవలం విదేశీ సహాయానికి విదేశ ప్రగతిని గాపీకొట్టడానికే మనం ఉద్దేశించకపోయేట్లయితే మన దేశంకూడా సొంతంగా కొంత పరిశోధనావృత్తి సాగించాల్సి ఉంటుందనీ ఈ ఉద్దేశమే యీ పరిశోధనాశాలలకు మూలమనీ శ్రీ మీనన్ అన్నారు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్థలం సంపాదించి ఇచ్చినందుకు అభినందిస్తూ శ్రీ మీనన్ ఇలాంటి పరిశోధనశాలలు ఇంకా ఆంధ్రప్రదేశ్‌లో ముమ్ముందు ఏర్పాటు కాగలవని ఆశించారు.

ఈ ఉదయం నగరానికి వచ్చిన శ్రీ మీనన్ సాయంత్రం 7.15 లకు విమానంలో బెంగుళూరు వెళ్లారు.

'రాయబారాల కెవరినీ నేను నియోగించలేదు'

శ్రీ సంజీవయ్య వ్యవహారాన్ని గురించి విలేఖరుల గోష్ఠిలో ముఖ్యమంత్రి వివరణ

హైద్రాబాద్, ఏప్రిల్ 1

శ్రీ సంజీవయ్యకు మంత్రివర్గంలో చేరాల్సిందిగా నచ్చజెప్పడానికిగాని ఈవిషయంలో సంప్రదింపులు జరుపడానికిగాని తానెవరినీ నియమించలేదనీ ఉన్నత స్థాయి నిమ్నస్థాయి సమాలోచనల ప్రమేయమేలేదనీ తాను పార్టీ నాయకుడు కనుక ఎవరైనా వచ్చి తనతో మాట్లాడవచ్చుననీ నేడు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి విలేఖరుల గోష్ఠిలో తెలిపారు.

తాను స్నేహపూర్వకంగాహృదయపూర్వకంగా తన మంత్రివర్గంలోకి శ్రీ సంజీవయ్యను ఆహ్వానించాననీ ఇప్పటికీ ఆ ఆహ్వానం అలాగే ఉందనీ శ్రీ సంజీవరెడ్డి అన్నారు. ఒకవేళ శ్రీ సంజీవయ్య ఆహ్వానాన్ని అంగీకరించకపోతే మరొకర్ని మంత్రిగా చేసుకుంటారా అన్న ప్రశ్నకు శ్రీ సంజీవరెడ్డి "ఇప్పుడే ఇన్ని అయితే గియితేలు ఆమోదించడం మంచిదికాదు" అని జవాబిచ్చారు.

శ్రీ సంజీవయ్య ఢిల్లీ ప్రయాణం విషయం తనకి ఉదయం పత్రికలలో చూసేవరకూ తెలియదని శ్రీ సంజీవరెడ్డి విలేఖరులతో అన్నారు.

కాంగ్రెసు శాసనసభా పార్టీలో స్వతంత్రుల్ని చేర్చుకొనే విషయమై కొందరు ప్రశ్నించగా శ్రీ సంజీవరెడ్డి యిది అఖిలభారత స్థాయిలో కాంగ్రెసు కార్యవర్గం నిర్దేశించవలసిన విషయమనీ మరో ఆరునెలల వరకూ యీ స్వతంత్రుల వ్యవహారాన్ని గురించి ప్రశ్నించవద్దనీ అన్నారు. ఈలోగా ఏమీ జరుగవన్నారు.

మద్యనిషేధం తొలగదు

మద్యనిషేధ సమస్యను ప్రస్తావించి ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి మద్యనిషేధం తొలగించే సమస్యే లేదనీ రాష్ట్రంలోనే కొంత ప్రాంతంలో నిషేధం మరికొంత ప్రాంతంలో కొనసాగుతు అమల్లో ఉండడం ఆంధ్రప్రదేశ్‌లో వ్యవహారమే కాదనీ బొంబాయి, గుజరాత్, మద్రాస్‌ల్లో మినహా ఏ రాష్ట్రంలోనూ పూర్తిగా మద్యనిషేధం లేదనీ వివరించారు.

ఆర్. టి. సి. రద్దు జరగదు

రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ వల్ల కేంద్రానికి ఆదాయం వస్తున్నది కాబట్టి ఆర్. టి. సి. రద్దు చేయవచ్చుకదా అన్న సూచనకు జవాబిస్తూ ముఖ్యమంత్రి ఆదాయం వస్తున్న చెల్లింపు విషయం ఆలోచించకుండానే ఆర్. టి. సి. ఏర్పాటు కాలేదనీ కార్పొరేషన్ నిర్వహణలో లోపాలుంటే తొలగించవలసిందేగాని దాన్ని రద్దుచేయడం జరుగదనీ తెలిపారు. ప్రయివేటు రూట్లన్నీ చేపట్టడానికి ధనాభావం వల్లనే దశలు దశలుగా బస్సు రూట్ల జాతీయకరణ జరుగుతున్నదనీ ఏమైనా మూడో ప్రణాళికాంతానికి సంపూర్ణంగా బస్సు రూట్ల జాతీయకరణ ముగుస్తుందనీ ముఖ్యమంత్రి తెలిపారు.

కృష్ణాజ్యారేజిక్రింది ఆంధ్ర కేటాయింపు విషయాన్ని రాష్ట్రమంత్రి వర్గం పరిశీలించి నిర్ణయం తీసుకోనున్నట్లాయన తెలిపారు.

ఆల్విన్ మెటల్ వర్క్స్

ఆల్విన్ మెటల్ వర్క్సులో 49 శాతం వాటాలు ప్రభుత్వానికున్నాయనీ ఇప్పుడా సంస్థ మరో 80 లక్షలకై వాటాల అమ్మకాన్ని ప్రకటించి ప్రభుత్వం అదనపు వాటాలు కొనేదీ లేనిదీ 2 నెలలలో తెలుపాలని కోరిందనీ ప్రభుత్వ హక్కులు ప్రాధాన్యం తగ్గకుండా ఉండాలి కాబట్టి 49 శాతం వాటాలు ప్రభుత్వానికి ఉండేట్లు చూడాలని తాను భావిస్తున్నాననీ కూడా నేడు ముఖ్యమంత్రి వివరించారు.

పేట గోష్ఠిలో నగరంలో విద్యుచ్ఛక్తి సప్లయి తరుచు బంద్ కావడం ప్రస్తావించబడగా ఇకముందట్టి విధముగా జరుగదనీ ఇంజనీర్లు తనకు హామీఇచ్చినట్లు ముఖ్యమంత్రి చెప్పి దించారు.

శాసనమండలి వాయిదా

ఆంధ్రప్రదేశ్ కౌలుదారీ సవరణ బిల్లు, ఆంధ్రప్రదేశ్ గ్రామపంచాయతుల సవరణబిల్లుల్ని ఆమోదించిన అనంతరం నేడు రాష్ట్రశాసన మండలి సమావేశాలు కూడా వాయిదా పడ్డాయి.

చర్చకు జవాబిస్తు రివెన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి వచ్చే సమావేశంలో సమగ్ర కౌలుదారీ శాసనం ప్రవేశపెట్టి పరంపరవాటికి అమల్లోకి తేగలమని హామీఇచ్చారు. ప్లానింగ్ మంత్రి డా॥ చెన్నారెడ్డి గ్రామపంచాయతులకు చెందిన సమగ్రశాసన వచ్చే సమావేశంలో ప్రతిపాదింప బడగలదన్నారు.

—...

హైద్రాబాద్ హిందీ ప్రచార సభ

భూషణ, విద్వాన్ ఫలితాలు

హైద్రాబాద్, ఏప్రిల్ 1

గత ఫిబ్రవరిలో హైద్రాబాద్ హిందీ ప్రచారసభ జరిపిన భూషణ, విద్వాన్ పరీక్షలలో దిగువవారు ఉత్తీర్ణులయ్యారు:

భూషణ

ప్రథమ : 42 103 1070.

ద్వితీయ : 7 8 11 19 34 35 40 41 48 63 64 100 101 (139) 153 156 168 175 177 194 (207) (208) (209) 216 222 234 236 251 252 262 266 (272) 279 315 (317) 319 331 347 362 365 376 380 381 387 394 484 525 (533) 535 564 574 576 579 581 607 612 638 672 696 701 710 744 796 809 824 841 847 848 849 854 858 859 863 869 872 881 886 887 888 889 893 897 900 901 903 910 1023 1077.

స్థలాభావంవల్ల తృతీయశ్రేణి ఫలితాలు చేయలేకపోతున్నాం-సం॥

912 నుండి 959, 1080 నుండి 1167వ ఫలితాలు కడువాత ప్రకటింపబడుతాయి.

విద్వాన్ ఫలితాలు

ద్వితీయ : 16 82 149 157 173 227.

తృతీయ : 9 10 12 13 17 18 (22) (26) (27) 29 32 (33) 46 55 (57) 59 60 (64) 68 78 79 84 95 97 99 103 105 (107) 110 114 116 122 133 142 148 150 151 154 156 159 160 163 166 169 172 221 (223) 233 237 253 283 297 298 299 300

ప్రాకెట్ లో ఉన్న నంబర్ల వారు మౌఖికపరీక్షకుమాత్రంహాజరుకావాల్సి

కేంద్ర పారిశ్రామిక విస్తరణ శిక్షణసంస్థ

ఆర్థిక పరిశీలనా గోష్ఠి సమాప్తి

హైదరాబాదు, ఏప్రిల్ 1

హైదరాబాదులో యూసఫ్‌గూడలోని కేంద్ర పారిశ్రామిక విస్తరణ శిక్షణ సంస్థ యేర్పాటు చేసిన ఆర్థిక పరిశీలనా గోష్ఠి 1962 మార్చి 31 వ తేదీన ఆఖరయింది. ఈసంస్థ ఏర్పాటు చేసిన గోష్ఠులలో యిది రెండవది. కేంద్ర లఘు పారిశ్రామిక వ్యవస్థకు చెందిన 50 మంది ఉద్యోగులు యీ గోష్ఠిలో పాల్గొన్నారు.

ఆర్థిక పరిశీలనా సన్నద్ధులు, వాటి లక్ష్యాలనుగురించి, లఘు పరిశ్రమలను త్వరితంగా అభివృద్ధి చేసేందుకు ఆర్థిక పరిశోధనలు కూర్చగల దోహదాన్ని గురించి యీ గోష్ఠిలో చర్చించారు.

ఈ గోష్ఠిలో ప్రసంగించిన వారిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పారిశ్రామిక శాఖ కార్యదర్శి, శ్రీ ఎ. వెంకటాయుడు హైదరాబాదులోని భారత ఆర్థిక విద్యా సంస్థ డైరెక్టరు, ప్రొఫెసర్ ఎస్. వి. అయ్యర్, ఫోర్డు ఫౌండేషనుకు చెందిన డాక్టరు జె. ఇస్టెపోసెన్, ప్రొఫెసర్ పీటర్ కింగ్, ఆర్. ఎ. లిండ్లర్, కేంద్ర లఘు—పారిశ్రామిక వ్యవస్థలో ఆర్థిక పరిశీలనశాఖ డైరెక్టరు, డాక్టర్ ఎస్. ఎల్. శర్మ, పారిశ్రామిక శిక్షణ సంస్థ ప్రిన్సిపాలు, ప్రొఫెసర్ ఎ. డి. లోంబా వున్నారు.

...—

మద్రాసులోవృద్ధాప్యపు పింఛను పథకంఅమలు

మద్రాస్, ఏప్రిల్ 1

వృద్ధాప్య పింఛనుపథకానికిమద్రాసు ప్రభుత్వం మంజూరీ నిచ్చింది. పథకం యీ రోజు నుండి అమలులోకి వస్తుంది.

65 యేండ్ల వృద్ధులకు, ఆధ్యక్షము కుష్ఠువ్యాధి, పక్షవాతము, అంగవైకల్యంవల్ల అర్జించజాలని 60 యేండ్లుపైబడ్డ వృద్ధులకు నెలకు 20 రూపాయల పింఛను లభిస్తుంది. అట్టివృద్ధులకు 20 యేండ్లకు పైబడ్డ కొడుకు, కొడుకు కొడుకు, భర్తలేక భార్య వుండకూడదు. ఏ ఇతరత్ర ఆదాయమున్నా పింఛను లభించదు.

—...

అమెరికాచే మరొక అణ్వాస్త్ర ప్రయోగం

వాషింగ్‌టన్ ఏప్రిల్ 1

అమెరికా మరొక అణ్వస్త్రమును పసిఫిక్ భూగర్భంలో ప్రయోగించిందని అణుశక్తి కమిషన్ ప్రకటించింది.

4వ సంయుక్త వారం

శక్తి ఫిల్మ్స్

చైనా టౌన్

శా: సమ్మిళకపూర్, షకీల, హెలన్, మదన్‌పురి.

నిర్మాత, దర్శకుడు:

శక్తి సామంత్.

సంగీతం: రవి.

ప్రభాత్ - హైదరాబాద్

ప్రతిరోజు 3 ఆటలు:

3-30, 6-30, 9-30.

అలంకార్ - సికింద్రాబాద్

2 ఆటలు: 6-30, 9-30.

—విజయ విడుదల.

నేటి రాత్రి

పృథ్వీ పిక్చర్స్

రూప్‌లేఖ

శా: మహిపాల్, విజయచౌదరి

కృష్ణా-హైదరాబాద్

3 ఆటలు: 3-15, 6-30, 9-30

మనోహర్ - సికింద్రాబాద్

3 ఆటలు: 6-30, 9-30.

—విజయ రిలీజ్

ప్రేక్షకుల కోర్కెపై

సోమ, మంగళ, బుధవారము

సా॥ 2-30 గం.

ప్రత్యేక మ్యాట్నీలు

వి. నో. దా వారి

దేవదాసు

(తెలుగు)

కొత్త ప్రింటు

శా: నాగేశ్వరరావు, సావిత్రి.

మనోహర్ - సికింద్రాబాద్

బొంబాయిలో టెలివిజను కేంద్రం

3వ ప్రణాళికా కాలంలో స్థాపించనున్నట్లు కేంద్ర సమాచార రేడియో మంత్రిత్వశాఖ వార్షిక నివేదికలో వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

బొంబాయిలో ఒక టెలివిజన్ కేంద్రం, విదేశాలకు ప్రసారం చేసే నిమిత్తం హెచ్చు శక్తిగల షార్టువేవు ప్రసార యంత్రాలు తృతీయ ప్రణాళికా కాలంలో నెలకొల్పబడగలవని కేంద్ర సమాచార రేడియో మంత్రిత్వశాఖ 1961-62 వార్షిక నివేదికలో తెలియచేశారు.

ఢిల్లీలో 5 కిలోవాట్ల టెలివిజను పాత్రికేయులకు సంబంధించినపని జరుగుతోందని ఈ సంవత్సరంలో తిరుచిరాపల్లిలో 50 కిలోవాట్ల మీడియం వేవు ట్రాన్సుమిటర్, జమ్మూలో 1 కిలోవాటు ఫ్లాట్టువేవు ట్రాన్సుమిటరు నెలకొల్పడం జరిగిందని, మద్రాసులో 25 కిలోవాట్ల మీడియం వేవు ట్రాన్సుమిటరుకూడా నెలకొల్పబడిందని అందు వెల్లడించబడింది.

దేశవ్యాప్తంగా మీడియం వేవు ట్రాన్సుమిటర్ల స్థాపన కార్యక్రమం నిర్వహణ, భారత ఫిల్మ్ ఫెడరేషను సహకారంతో ద్వితీయ అంతర్జాతీయ ఫిల్మ్రదినోత్సవపు ఏర్పాట్లు, పంచవర్ష ప్రణాళికా ప్రచారానికి గ్రామ నగరాలలోని ఫిల్మ్రలు, ప్రదర్శనలు తీవ్రతర వినియోగం ఈ సంవత్సరపు విశేష కార్యక్రమాలలో ముఖ్యమైనవి.

ఆకాశవాణి

ఆకాశవాణి జూన్‌లో రజతోత్సవాలను జరుపుకున్నది. రవీంద్రనాథ్ టాగూర్ శత జయంత్యుత్సవాలకు సంబంధించిన అనేక ప్రత్యేక కార్యక్రమాలను ఆకాశవాణి వివిధ కేంద్రాలలో సాధ్యపడుగువాటి ప్రసారము చేశాయి. ప్రయోగాత్మక టెలివిజన్ కేంద్రం నాయ్యర్ సెరండరీ పాఠశాలలకు రోజువారీ పాఠాలను ప్రసారంచేసే మరొక అడుగు ముందుకు వెళ్ళింది.

మీడియం వేవు ట్రాన్సు మిటర్ల స్థాపన కార్యక్రమంక్రింద 56 ట్రాన్సుమిటర్లు ఏర్పాటవుతాయి కుర్సోంగ్ రేడియో కేంద్రం ఈ వేసవినుంచి పని చేస్తుంది. ఆకాశవాణి గోవా కేంద్రం పాంజీనుంచి ఈ సంవత్సరం జూన్ 9 నుంచీ పనిచేయడం ప్రారంభించింది. న్యూఢిల్లీలోని ఆకాశవాణి భవనం అనుకుని 650 మంది కూర్చునే బహుళ ప్రయోజనకరమయిన ఆకాశవాణి స్టూడియో-ఆడిటోరియం నిర్మించబడింది. ఇది యీ సంవత్సరంలోని మరొక ముఖ్యసంఘటన. మహాత్మాగాంధీ జీవితంలోని వివిధ అంశాలతో ఆయన జీవితగాథను తయారు చేసి ప్రచారం చేయడానికి ఒక ప్రత్యేక యూనిటు నెలకొల్పారు. జాతీయ సమైక్యతనుగురించి చదువుకున్న వారి కోసం, సామాన్యులకోసం ఉద్దేశించిన అనేక ప్రసంగాలను ప్రసారం చేశారు. చరిత్రనుంచి ఏరికూర్చిన పాఠాలు, జాతీయ భద్రతా, ఆర్థికాభివృద్ధికి పరస్పర సహకారం, సాంస్కృతిక, భాషా సమైక్యతలపై అనేక ప్రసంగాలు పైశ్రేణిక క్రింద ఏర్పాటుచేశారు.

పంచవర్ష ప్రణాళికా ప్రచారము కొనసాగించడానికి ఆకాశవాణి పత్రికా కార్యాలయంలో ప్రత్యేక పంచవర్ష ప్రణాళిక యూనిటు యేర్పాటుచేశారు. రేడియో గ్రామ గోష్ఠులు, జాతీయ సమైక్యతా సాధన కార్యక్రమాలను కూడా ఆయూనిటు చూస్తుంది

వివిధ భారతి

అఖిలభారత కరదంప కార్యక్రమం-వివిధభారతి- ప్రసార కాలం రెట్టింపు అయ్యింది. యీ కార్యక్రమం నాలుగేండ్లక్రితం ప్రారంభమయినది- యీ కార్యక్రమం ఇప్పుడు రోజు 3 గంటల సేపు శనివారాలు, ఆదివారాలు యితర పండగ రోజులలో రోజుకు 10 గంటలసేపు ప్రసారమవుతున్నది యీ కార్యక్రమాలను రికార్డు చేయడానికాగాను ప్రత్యేక ట్రాన్సు మిటర్ల యేర్పాటుకు ఆకాశవాణి మీడియం వేవు ట్రాన్సుమిటర్ల పథకంలో అవకాశము కల్పించారు. గ్రామరేడియో సెట్ల సప్లయి పథకంక్రింద వివిధరాష్ట్రాలకు 69970 సెట్లు సప్లయి చేయగా 1961-62లో 621 నెలకొల్పబడ్డాయి రేడియో గ్రామగోష్ఠుల సంఖ్య 1961 ఆఖరుకు 2,000కు పెరిగింది. తృతీయ పంచవర్షాళిక ఆఖరుకు ఈ సంఖ్యను 25 000కు పెంచాలని అభిమతమవుతున్నది.

ప్రపంచ వైజ్ఞానిక సంస్థ, ఫోర్డు ధర్మసంస్థల సహకారంతో సమీక్షా సంవత్సరంలో రెండు కార్యక్రమాలు ప్రారంభించారు. అవియినిటెలివిజనద్వారా సాంఘిక విద్యా సంచారం, ఢిల్లీలోని పాఠశాలలకు రిక్యులర్ టెలివిజను సర్వీసు.

అక్టోబర్ ప్రైజింగ్ దృశ్య ప్రచార శాఖ డైరెక్టరు కార్యాలయం వారు ఈ సందర్భంలో జనవరిలో మీటరు గేజ్- ప్రదర్శన-సినిమా రైలుపెట్టెను ప్రవేశపెట్టారు. ఆ కార్యాలయము అనేకచోట్ల సర్వహింద్ ప్రదర్శనలకు బహుమతులు కూడా వచ్చాయి ఢిల్లీలో జరిగిన భారత పారిశ్రామిక ప్రదర్శనంలో "మన భారత దేశం" అన్నశాల మెచ్చదగినదిగా ఉంది. సుమారు 10 లక్షలమంది ఆ శాలను దర్శించారు- ప్రదర్శనల పాత్రి, విధానాలు అన్న అంశంపైగోష్ఠి ఏర్పాటు చేశారు. అనేకమంది విదేశప్రతినిధులు అందులో పాల్గొన్నారు. ప్రధాన కార్యాలయంలోని శాఖ, 12 క్షేత్ర ప్రదర్శన యూనిట్లు, రాష్ట్ర గీతాలైక్యే వర్ధదర్శన పెట్టెల సహాయముతో 647 ప్రదర్శనలుఏర్పాటుచేశారు- క్రిందటి సంవత్సరం యేర్పాటు చేసిన ప్రదర్శనల సంఖ్య 418.

తృతీయ పంచవర్ష ప్రణాళిక, సమాజవికాస కార్యక్రమం, చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం, యాత్రిక కార్యక్రమాలు, రక్షణ, కుటుంబ నియంత్రణ, మెట్రిక్ కొలతలు తూనికలు గురించి ప్రచురణ సాహిత్యం విస్తారంగా వాడుకలోకి తెచ్చారు

ఫిల్మ్స్ డివిజన్

1961 జనవరినుంచి మార్చివరకూ 80 ఫిల్మ్రలను, ఏప్రిల్ నుంచి డిసెంబర్ వరకూ 61 ఫిల్మ్రలను ఫిల్మ్స్ డివిజన్ తయారు చేసింది. 1933 జనవరి నుంచి మార్చివరకూ 37 ఫిల్మ్రలు తయారు కాగలవు వాణిజ్య ప్రయోజనాలుగల చిన్న ఫిల్మ్రలు. వార్తా చిత్రాలు ఇంగ్లీషు, 12 భారతీయ భాషలలోకి డబ్బింగు చేయబడుతున్నాయి. ఆ భాషలు యివి: అస్సామీస్, బెంగాలీ, గుజరాతీ, హిందీ, కన్నడ, మళయాళం, మరాఠీ, ఒరియా, పంజాబీ, తమిళం, తెలుగు, ఉర్దూ.

కుటుంబ నియంత్రణ, చేతితయారీ వస్తువులు, పంచవర్ష ప్రణాళికలగురించిన ఫిల్మ్రలను తిరిగి విడుదలకు ఏర్పాటు చేశారు. "ఓటు ఎలా వేయాలి" అన్నవిషయంపై జనరల్ ఎన్నికలకు సంబంధించినఫిల్మ్రతయారు చేశారు. ఆ ఫిల్మ్రకు 669 అడనపు కాపీలు తీశారు.

కాలర ఫిల్మ్ సంఘం 5 ఫిల్మ్రలు తాలూకు భారతీయ భాషలలో అనువాదచిత్రాలు తయారు చేసింది.

ఫిల్మ్రలను సెన్సారు చేయడంలో సెన్సారుబోర్డుకు తోడ్పడడానికి బొంబాయిలో నిర్మాతల సంఘం నెలకొల్పబడింది. చలనచిత్రాలు భాషాగ్రహణం, సౌండు రికార్డింగు, ఫిల్మ్ ఎడిటింగులలో పునశ్చరణ కూర్పు 1961లో ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లో ప్రారంభించారు. మొదటి రిక్యులర్ కోర్సు క్రిందటి సంవత్సరం ఆగస్టులో ప్రారంభమయినది ఆ ఇన్‌స్టిట్యూట్‌లో బయట నిర్మాతలకు స్టూడియో సౌకర్యాలు అద్దెపద్ధతిపై కల్పించే పథకం త్వరలో అమలులోకి వస్తుంది ఆ సంస్థలో జాతీయప్రాచీన ఫిల్మాలయం నెలకొల్పబడింది.

ఫిల్మ్రల ఎగుమతి ప్రోత్సాహకర చర్యగా క్రిందటి సంవత్సరం ఆగస్టులో జకార్తాలో భారతీయ ఫిల్మ్రల ప్రదర్శనం జరిగింది. కెయిరోలో భారత ఫిల్మ్ర ఉత్సవం జరపడానికి చర్యలు తీసుకుంటున్నారు.

ఢిల్లీలో ద్వితీయ అంతర్జాతీయ ఫిల్మ్రదినోత్సవం, కలకత్తా మద్రాసు, బొంబాయిలలో ఫిల్మ్రవారోత్సవాలు జరిగాయి. భారతదేశం యునైటెడు నేషన్సుగాక 86 దేశాలు యీ ఉత్సవములో పాల్గొన్నాయి- 34 ఫీచర్ ఫిల్మ్రలు, 59 డాక్యుమెంటరీ ఫిల్మ్రలు ప్రదర్శించారు.

క్షేత్ర ప్రచార శాఖ

క్షేత్ర ప్రచారశాఖ తాలూకు వివిధ యూనిట్లు 21,589 ఫిల్మ్ర ప్రదర్శనలను ఏర్పాటు చేశాయి 15,066 స్థలాలను దర్శించి, 23,080 బహిరంగ సభలను ఏర్పాటు చేశారు. చర్చా గోష్ఠులు, నాటకప్రదర్శనలను కూడా నిర్వహించారు. భారత ప్రణాళికా వారోత్సవాలు, సమష్టి ప్రణాళిక ఉత్సవాలు కేంద్ర క్షేత్ర ప్రచార శాఖ, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించాయి.

ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో

నిరుడు డిసెంబర్‌లో తెలుగులోనూ కొత్తసమాచార కేంద్రం స్థాపించబడింది. హిందీ వార్తా పత్రికలకు వీలయినంత యెక్కువ ఉపయోగపడేదుకు వీలుగా ఢిల్లీలోని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో హిందీ శాఖకు వార్తాదాన, లోన్, పాట్నా, జయపూర్‌లలోని ప్రాంతీ కార్యాలయాలతో హిందీ టెలిప్రింటర్ ద్వారా కలిపారు. సమీక్షా కాలంలో యీ బ్యూరోద్వారా 8 808 భారత వార్తా పత్రికలకూ, యితర పత్రికలకూ వార్తలు అందచేశారు. మొత్తంమీద 50,608 (ఇంగ్లీషులో 12 259 హిందీలోనూ తదితర 11 భారతీయ భాషలలోనూ 38,544) వార్తలు పంపారు- సుమారు 30 మంది విదేశ ప్రముఖులు భారతదేశంలో పర్యటించి నప్పుడు దాదాపు 240 మంది విదేశ పత్రికా విలేఖరులకూ కెమెరామన్‌లకూ తగు సౌకర్యాలు కల్పించారు.

పత్రికాళికా ప్రచార కార్యక్రమాల నిర్వహణలో ఆనధికార సంస్థల సహకారాన్ని సేకరించేకృషి జరిగింది జనజాగరణ బృందం, భారత సేవక్ సమాజ్‌వంటి సంస్థలకు సహాయ కార్యక్రమాలిచ్చారు 1961లో జాతీయ పత్రికాళికా దినోత్సవం జరిపేందుకుగాను 37 విశ్వవిద్యాలయాలకూ, 193 ప్రణాళికా గోష్ఠి బృందాలకూ ఆర్థిక సహాయం చేశారు.

ప్రచురణల శాఖ

పత్రికురణలశాఖ 4 పక్ష పత్రికలనూ 12 మాసపత్రికలనూ 2త్రైమాసిక పత్రికలనూ ఆకాశవాణి తంపు 11 రేడియో కార్యక్రమాల పత్రికలనూ వెలువరిస్తూ వుండడమే గాక యీ శాఖ 1961లో 288 పుస్తకాలనూ కరపత్రాలనూ ప్రచురించింది భారత జాతీయ గ్రంథసంస్థ తంపున వివిధ భాషలలో 19 పుస్తకాలను ప్రచురించారు.

"గ్రామ పంచాయతీ గ్రంథాలయాలకు పాత్రికపదిక, సాంస్కృతిక సాహిత్యం" అనే పరంపరక్రింద వివిధ ప్రాంతీయ భాషలలో అనువాదానికి 60 పుస్తకాలను ఎంచుకున్నారు. ప్రణాళికకు సంబంధించిన 11 కరపత్రాలను అన్నిభాషలలోనూ ప్రచురించి పత్రికలకు భారీయెత్తున అందజేశారు మహాత్మాగాంధీ రచనలు, అయిదవ సంపుటం, 1905-6" అన్న గ్రంథాన్ని ఇంగ్లీషు, హిందీ భాషలలో వెలువరించారు.

యునైటెడ్ నేషన్సు విద్యా వైజ్ఞానిక, సాంస్కృతిక సంస్థ తరపున యీశాఖ న్యూఢిల్లీలో "పుస్తక విక్రయి పద్ధతులు" అనే విషయంపై ఒక గోష్ఠి ఏర్పాటుచేసింది. ఫ్రాంక్‌ఫర్టు (పశ్చిమ జర్మనీ)లో జరిగిన అంతర్జాతీయ గ్రంథోత్సవంలో భారత పుస్తక వ్యాపారులు పాల్గొన్నారు

దేశములో పత్రికలసంఖ్య' వాటి సర్క్యులేషనూ 1960లో పెరిగాయని 1961లో విడుదలయిన ప్రెస్‌రిజిస్ట్రార్ వార్షిక నివేదికలో వ్రాసికటించారు అన్ని భాషా పత్రికల విషయంలోని యీ పెరుగుదల శాతవచ్చింది దేశంలో ప్రచురించ బడుతున్న పత్రికల సంఖ్య 1959వ సంవత్సరం ఆఖరుకు 7,651 లాగా, 1960 డిసెంబర్ 31న ఆ సంఖ్య 8,028కు పెరిగింది. ఇంతకు ముందు సంవత్సరాలలోవలెనే ఇంగ్లీషు (1247), హిందీ (1682), భాషా పత్రికల సంఖ్యే హెచ్చుఅనికూడా అనిపించింది లెక్కన్నారు. న్యూస్ ప్రింటును వార్తాపత్రికలకు కేటాయించడం, దానిని దిగుమతిచేసి, పంపిణీ చేయడాలలో ప్రెస్ రిజిస్ట్రార్ కేంద్ర వాణిజ్య, పారిశ్రామిక మంత్రిత్వ శాఖకు తోడ్పడుతున్నారు, సర్క్యులేషన్ వివరాల తనిఖీ ఫలితంగా, న్యూస్ ప్రింటు కోటా తగ్గించారు. తత్ఫలితంగా దాదాపు రూ. 25 లక్షల విలువయిన విదేశ మారక ద్రవ్యం ఆదాఅవుతోంది

సంగీత, నాటక శాఖ

సంగీత, నాటకశాఖ సమీక్షా కాలంలో వివిధ భాషలలో సుమారు 8200 ప్రదర్శన లేర్పాటుచేసింది.

పరిశోధన, అస్యయశాఖ "ఇండియా 1962- సమాచార దర్శిని"ని తయారుచేస్తోంది. సంగీత, నాటకశాఖ నిర్వహించిన, లేదా దాని తంపున నిర్వహించబడిన కార్యక్రమాలపై వర్ణనల అభిప్రాయ సేకరణ పూర్తయినది. ఈ మంత్రిత్వ శాఖకు చెందిన ప్రచార సాధనాల ద్వారా నిర్వహించిన ప్రణాళికా ప్రచారం మదింపు కార్యక్రమాన్ని ప్రారంభించాలని కూడా తలపెట్టారు.

ఆల్జీరియా అల్లరులు

అల్జీర్స్, ఏప్రిల్ 1

50మంది అల్జీరియా ప్రదర్శకులూ గత సోమవారం సైనికులు ఎక్కోటచంపారో అక్కోటికెళ్లి పుష్పగుచ్ఛాలనుసమర్పించాల్సిందిగా ప్రభుత్వవ్యతిరేక కోర్కెమనవాయకులుప్రజలనూ కోరారు

ఆగస్టు అర్నౌల్డు వాయకత్వాన గల యీ ఉద్యమం ఉద్రేగింపులుగా వెళ్ళగూడదని, అందువల్ల ఘర్షణలు జరిగే ప్రమాదముందని హెచ్చరించబడింది. శవాలను పూడ్చిన చోటికి పత్రికలు వెళ్ళి శ్రద్ధాంజలి తెలుపాలని నినిమాలు, డ్యాన్సుహాలులు, స్టేడియంలను మూసివేయాలని గత రాత్రి కరపత్రాలు పంచబడినవి.

నిన్న అల్జీరియాలో జరిగిన ఘర్షణలలో 20 మంది చనిపోయారని మరో 11 గురు గాయపడ్డారని సైనికాధికారులు తెలిపారు గత రాత్రి విప్లవకారులు ఏస్ ప్రాన్సు కార్యాలయంపై కాల్పులు జరిపారు. నగరంలో 11 చోట్ల ప్లాస్టిక్ బాంబులు పేలినవి.

లక్నో వయోజనవిద్యా కేంద్రానికి విరాళాల సేకరణోద్యమం

డెట్రాయిట్, ఏప్రిల్ 1

మహాత్మాగాంధీ సంవత్సరాన్ని పురస్కరించి లక్నోలో వయోజన విద్యాకేంద్రం (లిటరసీహౌస్) స్థాపించిన, 88 ఏళ్ళ వయస్సుగల మెసెస్ వెల్తీ పెన్. ఫిషర్ అమెరికాలో ఉపన్యాసాలు ఇస్తూ ఈ వారం మొదలుకొని రెండు నెలల పాటు పర్యటిస్తున్నారు

న్యూయార్కులో జరిగే ప్రపంచ అక్షరాస్యతా వారోత్సవాల్లో తాను పాల్గొంటున్నామనీ, తాను అధ్యక్షురాలుగాఉన్న వరల్డు ఎడ్యుకేషన్ ఇన్ కార్పొరేటెడ్ సంస్థకు నిధిపోగుచేసే నిమిత్తం శాసిస్వర్యటన గావిస్తున్నామని శ్రీమతి ఫిషర్ ఒకప్రతికా విలేఖరితో చెప్పారు.

లిటరసీ విలేజీలో 15 లక్షలమంది భారతీయులకు పైగా చదువను వ్రాయనూ నేర్చుకున్నారనీ, ఇండియాలో 6,00,000కు పైగా గ్రామాలు ఉన్నవని జ్ఞాపకమొచ్చినప్పుడు ఒక నిట్టూర్పువిడిచి పనిచేయ ప్రారంభిస్తారని అన్నారామె

లక్నో సమీపంలో 10 ఎకరాల విస్తీర్ణంగల ప్రదేశంలో నిర్మింపబడిన ఆ వయోజన విద్యాకేంద్రంలో విద్యాబోధన సిద్ధతుల్లో 600 మంది భారతీయ యువజనులకు-ఉపాధ్యాయులు, సంఘసేవకులు, సహకార సేవకులు మొదలైనవారికి శిక్షణ నిచ్చారు. దీక్షాకంకణధారులై పనిచేసే ఈ స్త్రీ పురుషులందరూ 15,00,000 మంది గ్రామీణులకు చదువను, వ్రాయను నేర్పారు.

వరల్డు ఎడ్యుకేషనుసంస్థ దశమ వార్షికోత్సవ సందర్భంలో వారం రోజులపాటు జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో అమెరికాలో మోటారు పరిశ్రమ కేంద్రంగా పేర్గాంచిన ఆ నగరపౌరులు ఆ ప్రముఖ విద్యావేత్త శ్రీమతి ఫిషర్‌కు తోహాళ్లు అర్పిస్తున్నారు.

...—

ఉప్పునీటిలో ఉప్పు విరిచే పద్ధతి

అతిముఖ్య ప్రపంచ పథకమని అమెరికా విదేశీయాంగ మంత్రి అభిభాషణ

వాషింగ్‌టన్, ఏప్రిల్ 1

తక్కువ ఖర్చుతో ఉప్పునీటినిమంచినీరుగా మార్చేవిధానం "ప్రపంచంలో అతి ముఖ్యమైన పథకాలలో ఒకటి" అని అమెరికా విదేశీయాంగ మంత్రి స్టీర్డు ఎల్. యూడల్ చెప్పారు.

ఉప్పునీటి పరిశోధన పథకముతో సహకరించినపనిచేయటానికి దేశీయాంగ శాఖ, పరమాణుశక్తి కమిషను ఇటీవల ఒకఒప్పందంచేసుకొన్నవని ఆయన చెప్పారు. "ఇటువంటి ఒప్పందం జరగటము ఇదే ప్రథమం."

ఉప్పునీటిని మంచినీరుగా మార్చే పరిశోధనా పథకములో అమెరికాకు తెలిసిన సంగతులను ఇతర దేశాలకు కూడా తెలుపటానికి సిద్ధంగా ఉన్నామని శ్రీ యూడల్ చెల్లించారు. ప్రపంచంలో నీటి సమస్యా పరిష్కారానికి ఉప్పునీటిని మంచినీరుగామార్చటం ఒక్కటే "చిట్కా" కాదన్నప్పటికీ ఈ పద్ధతి "నీటి కొరతవల్ల సంభవించే చావులను, వ్యాధులను చాలవరకు నివారించగలదు ప్రపంచంలో శాంతి స్థాపనకు ఇది దోహదకారి కాగలదు" అని వక్కాణించారు శ్రీ యూడల్.

ఉప్పునీటిని విరచటంలో సాధించబడిన శాస్త్ర విజయాలపై బుధవారం వాడు జరిగిన ఒక సమావేశములో మాట్లాడుతూ శ్రీ యూడలు ఇట్లా అన్నారు: "ఐక్యరాజ్య సమితితో సంబంధంగల మారు వెనుక చక్కిన దేశాలూ, ప్రదేశాలలోకనీసం 60 నీటి కరువును ఎదుర్కొంటున్నవి. ఆ ప్రాంతాలలో సాంప్రదాయేతర పద్ధతులు అవలంబించితేనప్ప-అంటే మురికినీటిని, ఉప్పునీటిని శుద్ధిచేసుకోవడం-అక్కడ ఈ సమస్యను పరిష్కరించటం సాధ్యం కాదు."

గత సంవత్సరం అమెరికాలో ఉప్పునీటి విరిచే మూడు ప్రయోగాలలో యంత్రాలను, మూడు విభిన్న పద్ధతులలో వెలికొల్పి "చెప్పుకోదగిన" విజయాలుసాధించబడినవి అన్నారాయన

శిలువేరు గ్రామంలో విధ్వంసక చర్యలు

ఎన్నికల్లో ఓడినవర్గం వారిచే

(మా. ప్ర.)

మానుకోట, ఏప్రిల్ 1

మహబూబాబాదు తాలూకాలోని, శిలువేరు గ్రామంలో మొన్న జరిగిన రెడ్డికి రెండు దన పక్షులకొట్టము చొప్పు వాయెత్తగుల పెట్టబడినవి వారిఆయిల్ యింజన్ గూడా ధ్వంసం చేయబడినది.

రాజకీయ కక్షల వలన గ్రామములోని కొందరుదుండగీళ్లు ఈవిధ్వంస చర్యలు జరిపినట్లు తెలుస్తున్నది.

సాధారణ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులైన స్వతంత్ర అభ్యర్థి పక్షమున ప్రచారము చేసిన శ్రీ యిని వెన్నకృష్ణారెడ్డి అనుచరులవలన ఈ దుండగములు జరిగినట్లు భావించబడుతున్నది

తెలంగాణా స్కూళ్ళను డి.ఏ. లీనీకరణపథకంవర్తింపజేయాలి

విద్యామంత్రికి శాసనమండలి సభ్యుల అభ్యర్థన

హైదరాబాద్, ఏప్రిల్ 1

శాసన మండలిలో ఉపాధ్యాయ ప్రతినిధులు శ్రీయుతులు వి. వి. రాఘవాచార్యులు, వి. శ్రీరామమూర్తి, సింగరాజు రామకృష్ణయ్య, డి. వి. సుబ్బారావుశాస్త్రిగారలు మార్చి 27 నాడు రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజుతో కలిసిరోని ఉపాధ్యాయుల రిటైర్మెంటు వయస్సు 58 సంవత్సరాలకు పొడిగించాలనీ, గత సంవత్సరం, 56 సంవత్సరాలకు మాత్రమే పొడిగిస్తూ అరియు ఒక పడువరకే (ఇంటర్ గ్రేడ్లలో పనిచేసేవారికే వర్తించగలదని ప్రభుత్వము వెలువరించిన ఉత్తర్వును సవరించి అన్నివర్గాల ఉపాధ్యాయులకు వర్తించేటట్లుగా వెంటనే ఉత్తర్వులు వెలువరించాలనీ కోరారు.

కరువు భత్యము విలీనీకరణ పథకములో చేర్చబడని తెలంగాణా ఉపాధ్యాయుల పే స్కేళ్ళలో కూడా జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సిఫారసు ననుసరించి కరువు భత్యము కలిపివేసి కొత్త స్కేళ్ళను ఏర్పాటు చేయాలని కూడా యం. యల్. ఏ. లు కోరారు.

ఉపాధ్యాయులకు హాస్టళ్ళలో నిమిత్తము లేకుండా విద్యార్హతనుబట్టి వారికి రావలసిన వేతనమివ్వాలనీ 1958నాటి పేరిమిటీ గావించిన సిఫారసు ప్రభుత్వము తక్షణము అమలు పరచాలని, డ్రాయింగు మాస్టర్లను, ఫిజికల్ ట్రేనింగు ఇన్‌స్పెక్టర్ల పోస్టులు మొత్తములో 25 0/0 మొదటి గ్రేడు పోస్టులుగా మార్చాలనే పేరిమిటీ సిఫారసుకూడా అమలు పరచాలని, ట్రేడు గ్రాజువేట్లకుతో సమానమైన స్కేలు పొందుతున్న ఫస్టు గ్రేడు భాషాపండితులందరికీ ట్రేడు గ్రాజువేట్లకువలె మూడు అడ్వాన్సు ఇంక్రిమెంట్లు ఇవ్వాలి, మూడవ గ్రేడు భాషాపండితులను కొన్నిజిల్లాపరిషత్తులలో ప్రతి విద్యాసంవత్సరాంతంలో తొలగించి, మరుసటి సంవత్సరములో మళ్ళీ నియమిస్తూ వారిని ఏళ్ళతరబడిగా తాత్కాలికోద్యోగులుగాకొనసాగించే పద్ధతికి స్వస్తిచెప్పి 1-11-58 వాటినుండి వారిలో అర్హులైన వారి నందరిని 41 2-65 గ్రేడులో స్థిరీకరింపజేసి, ఇంక్రిమెంట్లు యుక్తముగా వారికి వెనుకటి బకాయిలు చెల్లించాలని, ప్రభుత్వము స్వాధీనపరచుకున్న ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల ఉద్యోగ కాలపరిమితి ఇతర సౌకర్యాలు, వారుతకు పూర్వము పొందుతున్న వాటిని, ఇప్పుడుకూడా పొందేటట్లుచూడాలి తెలంగాణా ప్రాంతమున బహుళార్థక సాధక పాఠశాలలలో 11, 12 తరగతులకు బోధించే క్రేండు గ్రాజువేట్లకు ఇతరులకు 15/-రూ॥ల స్పెషల్ అలవెన్సు చెల్లించాలని, స్వల్పకాలికమైన బి. ఇ. శిక్షణ కోర్సు వెంటనే ప్రవేశపెట్టి వాలుగుమానాలతోడ్పుగా సర్దుబాటుచేయాలి. అట్టివారు ప్రతిభేటా పెట్టెందరులో బి. ఇ. పరీక్షలో చేరేటట్లు చేయాలి, అన్ని కాలేజీలలో పనిచేసే ఉపాధ్యాయులకు విశ్వవిద్యాలయాల గ్రాంట్ల సంఘము సిఫారసు చేసిన స్కేళ్ళు వర్తింపజేస్తూ వెంటనే ఉత్తర్వులు వెలువరించాలని నివేదికలో కోరారు.

ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలు

ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయుల ఉద్యోగ రక్షణ, జీత భత్యాల సమస్య చాలా తీవ్రరూపము ధరించినది కనుక ప్రభుత్వముచే నియమింపబడిన ప్రత్యేక సంఘము చేసిన సిఫారసులను వెంటనే అమలు పరచాలని కూడా విద్యామంత్రిని శాసనమండలి సభ్యులు కోరారు. ఈ దిగువ వాఠశాలల ఉపాధ్యాయుల తక్షణ సమస్యలు పరిష్కరించాలని కోరినైనది. కాయస్థ పాఠశాల (హైదరాబాదు), సాధనమందిం హైస్కూలు కొల్లూరు, ఎం. కె. జి, యం. హైస్కూలు (భీమవరం)లను ప్రభుత్వము స్వాధీన పరచుకోవాలి.

మెథడిస్టు పాఠశాలలో అక్రమముగా తొలగింపబడిన ఉపాధ్యాయులను తిరిగి చేర్చుకోవాలని విద్యాశాఖ డైరెక్టరు ఇచ్చిన ఉత్తర్వులను అమలు పరచి, వారికి తొలగింపబడిన నాటి నుంచి బకాయాలు చెల్లించాలి, ఆదయ్య స్మారకోన్నత పాఠశాల (సికింద్రాబాదు)లో గౌరవవ్యాయదర్శి చేస్తున్న దౌర్జన్యాలను అరికట్టి కమిటీ అధ్యక్షులైన రావుబహదూరు శ్రీ వెంకటేశులుగారికి పాఠశాల స్వాధీన బాధ్యత అప్పగించాలి ఘట్కేసరు గురుకుల్ హైస్కూలు పాలక వర్గమును వ్యవస్థీకరించాలి. అక్రమముగా తొలగింపబడిన ఆ పాఠశాల ఉపాధ్యాయులు సభ్యులయినందున, విద్యాశాఖ డైరెక్టరు ఉత్తర్వు ప్రకారము, తిరిగి ఉద్యోగములో చేర్చాలి.

పశ్చి

కలకత్తా రేవు సర్వీసులు

అత్యవసరమైనవిగా ప్రకటన

కలకత్తా, ఏప్రిల్ 1

కలకత్తా రేవు కమిషనర్ల క్రింద అన్ని సముద్ర సంబంధ సర్వీసులన్నీ అత్యవసర సర్వీసుల అర్డినెన్సు క్రింద అత్యవసరమైనవని ప్రకటించబడింది.

కేంద్ర ప్రభుత్వం కలకత్తా రేవు అధికారులకు యిచ్చిన అత్యవసర అధికారాలక్రింద హుగ్లీ పైలెట్లు పనిలో చేరకుంటే ఉత్పన్నమగు పరిస్థితుల నెదుర్కొనుటకు యీ చర్య తీసుకోబడింది.

ప్రస్తుతసర్వీసుపరిస్థితులకు అసంతృప్తిని తెలుపుతూ దాదాపు 48 మంది పైలెట్లు యీ మధ్య రాజీనామా లిచ్చారు.

పోయిన యౌవనము

మరియు ఆరోగ్యమును సంపాదించి తిరిగి తమ జీవితానందమును యోగ్యత సంపాదించుటకు నేడే సువర్ణసిద్ధి గాంచిన గవర్నమెంట్ రిజిష్టరుపొందిన డాక్టర్ చౌహాన్ గారితో వెంటనే సంప్రదించండి వారి దివ్యానుభవముతో నిరాశ చెందిన వేలకొలది యువకులకుజీవించటానికి ఇచ్చును ఉత్సాహాన్ని కలుగజేశారు. కావున ఈ సువర్ణావకాశమువల్ల లాభము పొందండి. స్త్రీ పురుషులకు ఉన్న గుప్త వ్యాధులను గూడా నమ్మకంగా బాగుచేశారు.

సంప్రదింపులకు సమయాలు:
ఉ॥ 8 గం॥ నుంచి రాత్రి 8 వరకు

కుల్దీప్ మెడికల్ హాల్,
హాంపల్లిచమన్, పబ్లిక్ గార్డెన్ రోడ్
హైదరాబాదు.
Estd. 1947

కావలెను

ఒక ప్రఖ్యాత కంపెనీయొక్క మోటారు ఇన్సూరెన్సు వ్యాపారము వ్యాప్తి పరుచుటకుగాను హైదరాబాద్, సికింద్రాబాద్ నగరములకు చెందిన తెలంగాణ ప్రాంతములలో ప్రతినిధులు కావలెను. విశిష్టమైన సామర్థ్యముగల అభ్యర్థులకు మంచి సమ్మతమైన నిబంధనలు జనరల్ ఇన్సూరెన్సులో యిదివరకు మీకుగల అనుభవముతో దరఖాస్తులు వెంటనే ది ప్రీమియర్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్ శాఖినాడ వారికి పంపండి.



హైదరాబాదు-ఎ

మంగళ వారం ఏప్రిల్ 8

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6.30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని, 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ (విజయవాడ నుండి రిలే), 7-30 విజయవాడ వలె, 8-00 ఆం-వా, 8-15 హిం-వా. 8-30 శంకరరావ్: సితార్, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికులకార్యక్రమం, 1-00 జి-ఎస్-జనార్దనరావు. 1-15 సుబ్బ సంగీత్, 1-30 వార్తగోష్ఠి: సిలయ విద్యానులు, 1-50 తె-వా. 2-00 హైదరాబాద్ బి వలె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ బి వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక వార్తకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 సాహిత్యసందిని, 6-30 నగరవాణి 7-00 తె-వా. 7-15 మరాఠీ లోతలకు. 7.30 స్పోర్ట్స్ డయరీ, 7-40 విరామ సంగీతం, 7.45 రేడియో ఎ-ర్రావాహిని, 7-55 విరామ సంగీతం, 8-00 ప్రసంగము (ఉర్దూ). 8-10 విరామ సంగీతం, 8-15 తెలుగు ఉత్తరాలకు జవాబులు, 8-30 టి-జి-ఎస్-నీరాఘవాచారి. 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9.30 నాటక సప్తాహము. 11 00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

60.12 మీ (4990 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

8-00 హైద్రాబాద్ ఎ వలె. 8-45 ప్రసార సమాప్తి.

43.02 మీ (7140) కి లో సై

మ॥ 12.30 హైద్రాబాద్ ఎ వలె, 2 00 టి-జి-ఎస్-నీరాఘవాచారి. 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6.15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము. 7-45 పిల్లల, బృందం: శహనాయ్ కచేరి (అమాయుల సమక్షమున. విజయవాడ ఆకాశవాణి కేంద్ర ఆవరణంలోగల ఓపెన్ ఏర్ థియేటర్ లో జరుగు కచేరి). 9-00 ఆం-వా, 9-15 రేడియో వార్తాచిత్రం, 9-30 (హైదరాబాద్ వలె. 11-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మహారాష్ట్ర పి. సి. సి. అధ్యక్షులుగ శ్రీ వినాయక్ రావ్ పాటిల్ ఎన్నిక

బొంబాయి, ఏప్రిల్ 1

మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెసు కమిటి అధ్యక్షులుగా శ్రీ వినాయక్ రావుపాటిల్ యెన్నికయ్యారు డా॥ గోపాల్ రావు ఖేడ్కర్ మంత్రివర్గములో చేరినందున శ్రీ పాటిల్ ను పి. సి. సి. అధ్యక్షతకు ఎన్నుకోవాల్సి వచ్చింది.

నూతన ప్రధాన కార్యదర్శులుగా శ్రీ వసంతరావు పాటిల్, శ్రీ మోహన్ భాగియా యెన్నికయ్యారు. ఉప మంత్రులుగా నియమింపబడ్డ ఇద్దరు ప్రధాన కార్యదర్శులు హెచ్ జి. వర్టక్, రాజారాం పాటిల్ రాజీనామాలీయగా వాటిని ఉపసంహరించుకొని కార్యదర్శులుగా కూడ బాధ్యత నిర్వహించుటకు కోరబడినారు.

.....

ఇప్పపూపు కంట్రాక్టర్లకు శ్రీ కొమరయ్య విజ్ఞప్తి

(మా విలేఖరి)

నిజామాబాద్, ఏప్రిల్ 1

నిజామాబాద్ జిల్లా ఉన్ని పారిశ్రామిక సహకార సంఘాధ్యక్షులు శ్రీ లైకన్ కొమురయ్య రెవిన్యూ, ఎక్సైజు శాఖలనుండి వెలువడిన జి. ఓ ప్రకారము మధ్యాహ్నము 12గంటల తరువాత గొర్రెలు మేపుకొనుటకు అనుమతి ఉన్నదని, వీరి ఉన్ని పారిశ్రామికులకు ఏ లాంటి ఇబ్బందులు కలుగకుండా కంట్రాక్టర్లు చూడాలని పత్రికా ముఖాన కోరారు.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభోదయం, 6-35 భక్తి రంజని, 6-55 ప్రసార తరంగిణి, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 జి-కె-సుబ్రహ్మణ్యం, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే) 1-00 పేరంటం, 1-30 జి-కె-సుబ్రహ్మణ్యం, 1-50 తె-వా. 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక వార్తకటనలు. 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 సాహిత్యసందిని (హైద్రాబాద్ నుండి రిలే), 6-30 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము. 7-45 పిల్లల, బృందం: శహనాయ్ కచేరి (అమాయుల సమక్షమున. విజయవాడ ఆకాశవాణి కేంద్ర ఆవరణంలోగల ఓపెన్ ఏర్ థియేటర్ లో జరుగు కచేరి). 9-00 ఆం-వా, 9-15 రేడియో వార్తాచిత్రం, 9-30 (హైదరాబాద్ వలె. 11-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

గ్రామాధికారుల సమస్యలు పరిశీలించబడతాయి

తెలంగాణా వతన్‌దార్ల సభలో రెవెన్యూమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి హామీ

హైదరాబాద్, ఏప్రిల్ 1

ప్రజాసమితి కోఠిలో నిన్న జరిగిన తెలంగాణా గ్రామవతన్‌దారీ సంఘ వార్షిక మహాసభను రాష్ట్ర రెవెన్యూ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి ప్రారంభిస్తూ గ్రామాధికారులనుద్దేశిస్తున్న వారసత్వపు హక్కులు, పొందుతున్న ప్రయోజనాలకు విఘాతం కలిగేరీతిలో సుప్రీంకోర్టు యిటీవల యిచ్చినతీర్పుపట్ల వారుయెదుర్కొనవలసిన యిబ్బందులను ప్రభుత్వం గమనిస్తూనే వున్నదన్నారు.

శ్రీ వేముగంటి మాధవరావు సభకు అధ్యక్షతవహించారు. రెవెన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి తమ ప్రసంగంలో పరిపాలనా నిర్వహణలో గ్రామాధికారుల దేశానికి చెప్పెనుకవంటివారని దీక్షతతో వారుయింతవరకు వ్యవహరిస్తున్నారని అలాంటివారి సమస్యలను పరిశీలించి వాటిని పరిష్కరించుటద్వారా వ్యాయం చేకూర్చుటకై కృషి జరుగగలదని హామీ యిచ్చారు. రాష్ట్రంలో యిప్పుడు చలామణి అవుతున్న రెండు సంఘాలవుకిని ప్రస్తావించి వతన్‌దార్లు యీవిధంగా ప్రత్యేక ప్రతిపత్తి కలిగిన రెండు సంఘాలను కలిగి వున్నందున ప్రభుత్వాధికారులు సమస్యల పరిష్కారానికై యీ సంస్థలకు చెందిన ముఖ్య వ్యక్తులతో సంబంధం పెట్టుకోడానికి యిబ్బంది యేర్పడగలదన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు.

మహాసభాధ్యక్షులు శ్రీ మాధవరావు తమ ప్రసంగంలో పూర్వ హైద్రాబాదు రాష్ట్రంలో అమలు పర్చుండ్ల వతన్‌దారీ విధానానికి సంబంధించిన పుట్టు పూర్వోత్తరాలను వివరిస్తూ యిది మొగల్ సామ్రాజ్యం కాలంనుంచి అనుక్రమంగావచ్చిన పద్ధతిగా అభివర్ణించారు. ఆంధ్రప్రాంతంలోని గ్రామాధికారుల నుద్దేశించి యిటీవల సుప్రీంకోర్టు యిచ్చినతీర్పును ప్రస్తావించి తెలంగాణాలోని గ్రామాధికారులు పబ్లిక్ ఆఫీసర్లుకానికారణాన (తీర్పు) దాని ప్రభావం వీరిపై పడదని తాము విశ్వసిస్తున్నామన్నారు. తెలంగాణాలోని గ్రామాధికారులంతా ఒకే సంఘపక్షులుగా సంఘటితం కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు శ్రీ పి. లక్ష్మణరావు అందచేసిన వార్షిక నివేదికలో యీప్రాంతమందు 10 వేలమంది కరణాలు, అదే సంఖ్యలో మాలీపటేళ్లు కొత్వాలీలు, 18వేలమంది మక్కూరీలు 7వేలమంది వీరడీలు కలరన్నారు. ఈసంస్థ తెలంగాణా గ్రామాధికారుల హక్కుల పరిరక్షణకై అత్యంత శ్రద్ధ తీసుకొని కృషి చేయటమే తన లక్ష్యంగాను ధ్యేయంగాను పెట్టుకొని వ్యవహరిస్తున్నదని నివేదిక వివరించారాయన. రాష్ట్రసంస్థ అధ్యక్షులు శ్రీ కిషన్ రావు ఖమ్మం సంఘఅధ్యక్షులు శ్రీ జగన్మోహనరావు మొదలైన ప్రముఖులు సభలో ఉపన్యసించారు. తెలంగాణా గ్రామాధికారుల సంఘమును తెలంగాణా గ్రామవతన్‌దారీ సంఘం మార్చుచేయుటకై సభలో నిర్ణయం తీసుకోబడినది.

వార్షిక మహాసభకు వెయ్యిమంది ప్రతినిధులు హాజరైనారు. వీరిలో విదర్భ కేరళ, మద్రాసు, మైసూరు, మహారాష్ట్ర రాష్ట్రాలలోని సర్కార్ రాయలసీమ జిల్లాలకుచెందిన సౌహార్ద ప్రతినిధులుకూడా కలరు.

తీర్మానాలు

తెలంగాణాలోని వతన్లు వతన్‌దార్లహక్కు కనుక రాజ్యాంగంలోని 16వ నిబంధన వతన్‌దార్ల వారసత్వానికి వర్తించదన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేస్తూ నిన్నటిసభలో తెలంగాణా గ్రామవతన్‌దార్లు ఒక తీర్మానం చేశారు.

సుప్రీంకోర్టు యిచ్చినతీర్పు ఆంధ్రప్రాంతానికి చెందిన గ్రామాధికారులకు పరిమితమైవున్న కారణాన వారికి వర్తిస్తుందని దానిని తెలంగాణాలోని వతన్‌దార్లకు (వ్యవస్థకు) వర్తింపచేయుట న్యాయంకాదని తీర్మానంలో పేర్కొనబడినది.

ఈ తీర్మానాలను తెలంగాణా వతన్‌దార్లకు వర్తింపచేస్తూ జారీచేసిన ప్రభుత్వ ఉత్తర్వులను సర్క్యులర్లు మొదలైనవాటిని రద్దుచేసి వతన్‌దార్లు వారసత్వానికి సంబంధించిన అపరిష్కృత కేసులను భవిష్యత్తులో రాబోయే కేసులను ప్రస్తుతపు కేసులను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ మరో తీర్మానం చేయబడినది "కాగజ్‌లిఖీ" మొదలైన పాత పద్ధతులను అమలుపరచాలని గ్రామపంచాయతీలు మొదలైన సంస్థలలో వతన్‌దార్లకు ప్రాతినిధ్యం కల్పించాలని పంచాయతీలు యెన్నికలలో వతన్‌దార్లు పోటీచేయుటకు యెదురయ్యే అవరోధాలను తొలగించాలని ప్రభుత్వాన్ని కోరుతూ సభలో తీర్మానాలుచేయబడినవి.

రేడియో నాటక సప్తాహం

సందర్భంలో ఆకాశవాణి హైదరాబాదునుంచి ఏప్రిల్ ఒకటవతేదీ రాత్రి 9-45 లకు ప్రసారం కావల్సిన "విలువామా" రేడియో నాటకం ఆ రోజే రాత్రి 10గంటలకు 15 నిమిషాలనుంచి 11 గంటల 45 నిమిషాలవరకు ప్రసారమౌతుంది.

విమానదళం 29 వ వార్షికోత్సవం

విమానదళం కృషికి శ్రీ మీనన్ ప్రశంస

హైదరాబాదు, ఏప్రిల్ 1

నేడు ఉదయం హాకింపేట విమానదళ కేంద్రంలో విమానదళం 29వ వార్షికోత్సవం ప్రారంభమయింది. రక్షణమంత్రి శ్రీ వి కె. కృష్ణమీనన్ ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ ఉత్సవ సందర్భంగా పరేడు, విమాన విన్యాసం, మొదలైన కార్యక్రమాలు వింత శోభనిచ్చాయి.

శ్రీ కృష్ణమీనన్ రాగానే పరేడ్‌ను తిలకించి వందనం స్వీకరించారు శ్రీ మీనన్ ఈ సందర్భమున ఉపన్యసిస్తూ గత 14సంవత్సరాలలో భారతవిమాన దళం మిక్కిలి అభివృద్ధి చెందిందని అన్నారు.

విమానదళమును నిర్వహించుటయందలి ముఖ్యోద్దేశం దేశరక్షణఅని, యితరులు తమపై దాడిచేసుకోనంతవరకు వారిపైకి యుద్ధానికి వెళ్ళుట తమ ధ్యేయంకాదని, పైనిక అవసరం లేనిదినం రావాలని తామాశిస్తున్నామని కాని ప్రస్తుత జాతీయ విశేషాల వల్ల సైన్యములను నిర్వహించుట అవసరమని రక్షణమంత్రి అన్నారు.

"రక్షణతోపాటు భారతవైమానిక దళం సివిలియన్ అధికారులకుగూడ సహాయపడుచున్నవి దేశంలో ప్రకృతి విపత్తులు సంభవించినపుడు ప్రజలకెంతో సహాయపడుచున్నవి. ప్రపంచ శాంతి పరిరక్షణకు అంతర్జాతీయ బాధ్యతలను నిర్వర్తించుచున్నవి" అని మీనన్ చెప్పారు.

విమానాలను, యితర రక్షణ పరికరాలన్ను భారత వైమానిక దళం ఉత్పత్తి చేయుశాస్త్రీయతను వహించుట గర్వకారణమని మీనన్ అన్నారు. పెక్కుమంది విమాన చోదకులను, అధికారులను హిందూస్థాన్ విమాన నిర్మాణ కేంద్రంవంటి సంస్థలకు లభింపజేయునట్టి వైమానికదళం ఒక్క మన దేశంలో తప్ప మరెచ్చటమా లేదని ఆయన అన్నారు.

దేశ అవసరాలను తీర్చేందుకై పూనా, కాన్పూర్, బెంగ్లూర్‌లో రక్షణ సంస్థలు నెలకొల్పబడినవి. సాంకేతిక శాస్త్రీయవృద్ధి, పరిశోధన ప్రక్క ప్రక్క అభివృద్ధి అగుచున్నవి. దేశంలో సాంకేతిక శిక్షణ సంస్థలను పెంచుటేగాక విదేశాలకు శిక్షణార్థం పెక్కుమందినివృద్ధిపర్చుచున్నది విమానయానములో పెక్కుదుర్ఘటనలు జరుగుచున్నా విమానదళంలో చేరువారిసంఖ్య పెరుగుచున్నందుకు మీనన్ సంతోషం వెలిబుచ్చారు.

రాష్ట్రపతి, ప్రధాని, విమానదళాధిపతి పంపిన సందేశాలు చదువబడినవి.

విమానదళ కేంద్రంలో విమానాలు, వాటి పరికరాలు ప్రదర్శించబడినవి.

—...

విజయవాడ-రాయనపాడుల మధ్య రెండో రైలులైను

డా॥ కె.ఎల్. రావు (ఎం.పి.)చే ప్రారంభోత్సవం

విజయవాడ, ఏప్రిల్ 1

సెంట్రల్ రైల్వే విజయవాడ డోర్నకల్ సెక్షన్‌లో విజయవాడ-రాయనపాడుల మధ్య 6 మైళ్ళదూరం నిర్మించబడిన రెండో రైలు లైనుకు శ్రీ కె.ఎల్.రావు (ఎం.పి.) నిన్న ప్రారంభోత్సవం చేశారు.

ప్రజలు పరుకుల రవాణా సౌకర్యాలవల్ల రైల్వేలు తీసుకుంటున్న శ్రద్ధకు డా॥ కె.ఎల్.రావు అభినందించారు

విజయవాడడివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ సి. ఎస్. పరమేశ్వరన్ మాట్లాడుతూ సింగరేడి బొగ్గు గనుల ఉత్పత్తి అధిక్యంవల్ల విజయవాడ-డోర్నకల్‌లమధ్య రెండో రైలులైను నిర్మాణానికి రైల్వేశాఖ పూనుకున్నదన్నారు. సింగరేడి బొగ్గు రవాణా నిమిత్తం నిర్మించబడుతున్న ఈ రెండో లైను నిర్మాణంలో నేడు ప్రారంభోత్సవం జరుపబడిన 6 మైళ్ళ లైను ఒక భాగం మాత్రమే.

.....

సనాతన సభలు

పాడ్‌నగర్, ఏప్రిల్ 1

మహర్షి శ్రీ మలయాళస్వాముల వారి సనాతన వేదాంతజ్ఞానసభలు పాడ్‌నగర్‌లో మార్చి 21, 22, 23 తేదీల్లో నిర్వహింపబడినవి. సభాకార్యదర్శి శ్రీ శ్రీకరణం స్వాగతాన్ని సమస్తూ వక్తలను శ్రోతలకు పరిచయం చేశారు శ్రీ విద్యాప్రకాశానంద, శ్రీ విద్యానంద, శ్రీ రామకృష్ణానంద, సాధుజవాబాయి, సాధు లక్ష్మీనరసింహశర్మ, శ్రీ సహజానంద ప్రభృతులు ఉపన్యసించారు - పలు ప్రాంతాలనుంచివచ్చిన వేలాది ప్రజలకు డాక్టర్ వి. రామాచార్యులు, వారి మిత్రబృందము ఉచిత భోజన వసతులు కల్పించారు.

మెసర్స్ కల్వసూర్యనారాయణ ఉస్మాన్‌గంజ్ అండ్ కమిషన్ ఏజంటు
ఫోన్ నెం. 44 2
హైద్రాబాద్, మార్చి 31
(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100 కిలోగ్రాములు)	
పాలకుర్లు బియ్యం	58-00 68-50
గుజ్జలు	59-50 61-00
నెం. 19 నెంబర్లు	57-00 60-00
దొడ్డు బియ్యం	55-00 56-00
గర్కులు	56-00 67-00
వానకాలాలు	59-00 61-00
బంగారు తీగెలు	78-00 80-00
గొట్టెబియ్యం	50-00 62-00
24 నెంబర్లు	68-00 64-00
ఎస్.కె.కె. బియ్యం	61-00 62-00
కొత్తసాంబర్లు	68-00 78-00
పాతసాంబర్లు	76-00 92-00
కుసుమ బియ్యం	57-00 58-00
పచ్చకొన్నలు	86-00 87-50
చట్టి కొన్నలు	87-00 88-50
తెల్లకొన్నలు	48-00 45-00
పసుపు	116-00 118-00
కందులు పెద్దవి	89-00 42-50
కందులు చిన్నవి	84-00 86 00
మినుములు	62-00 67 00
పెసలు	41-00 48-00
పెసలు	44-00 48-00
ఉలవలు	26-00 29-00
మిరపకాయలు	110-00 180-00
చింతచండు	64-00 90-00
పుల్లిగడ్డ	7-00 10-00
యెల్లిగడ్డ	58-00 68-00
తెల్లనువ్వులు	114-00 182-00
ఆముదాలు	62-00 64-00
ధనియాలు	64-00 72-00
జీలకర్రలు	45-00 47-00
ఇలాతిపల్కు పెద్దది	98-00 101-00
ఇలాతిపల్కు సం॥ 18	76-00 82-00
బన్సి గోధుమలు	58 00 68-00
కర్‌బతి గోధుమలు	55-00 60-00
పత్తిగింజలు	86 00 88-00
కందిపప్పు పెద్దది	57-00 58-00
కందిపప్పు చిన్నది.	50-00 50-50
పెసరపప్పు	43-00 62-00
మినుపపప్పు	88-00 90-00
పెసరపప్పు	66-00 68-00
పల్కుసూనె 10 కిలో	19-00 19-12
కట్టెనిండి	22-50 22-75
అవిసెలు	84-00 40-00
బెల్లం	82-00 42-00

.....

వెండి బంగారు ధరలు

పముచ్చాలరామచులుగారిచంద్రయ్య
ఫోన్ నెం. 4890
హైద్రాబాదు, మార్చి 31

బంగారం 10 గ్రాం	121-50
ఆర్నోక్ ఫిన్ ,,	121-75
నవరత్న	97-00
వెండి (1కిలోగ్రాం)	222 00
వెండి చిల్లర	2-25

ఇదే ఎసో—పెట్రోలియం శక్తియొక్క క్రొత్త చిహ్నము!

Esso

ఎసో స్టాండర్డ్ ఈస్టర్న్, ఇన్‌కార్పొరేటెడ్

—భారత దేశములో క్రొత్తపేరు. పెట్రోలియం శక్తి, సేవ, ఇంజినీరింగ్, పరిశోధన, ప్రగతి మొదలైన వాటిలో అగ్రగణ్యతను యీ పేరు తెలుపుతుంది.

ఎసో స్టాండర్డ్ ఈస్టర్న్, ఇన్‌కార్పొరేటెడ్ (పరిమితమైన బాధ్యతతో యు. ఎస్. ఎ. లో స్థాపించబడినది)

స్థాపితం 1920
రెడ్డి అండ్ కో రిజిష్టర్డ్
గోపాలపురం. తూ॥ గో॥ జిల్లా.
కుష్ఠు బాల్లి మేహపొడి
శాస్త్రీయ
వగైరా చర్మ, సుఖ, స్త్రీల కుసుమ వ్యాధులకు గ్యారంటీ చికిత్స
ఆయుర్వేద ఔషధములు లభించును.
REDDY & CO. (REGD) GOPALAPURAM, E.G.DT. (A.P.)
కేటలాగు సలహా ఉచితము.
మా బ్రాంచి ఆఫీసు: 8560 కింగ్స్‌వే సికింద్రాబాద్.

23 వ సంయుక్త వారం:

అన్న పూర్ణా వారి
ఇద్దరు మిత్రులు
దీపక్ మహల్
హైదరాబాదు
రోజూ: 2-30, 6-300 9-30.
నవయుగ విడుదల.

నూతన సంవత్సర కానుక
పూర్తి గేవాకలర్ తెలుగు పౌరాణిక చిత్రం.
శ్రీ వెంకటేశ్వర ప్రొడక్షన్స్
శ్రీ పద్మావతీ కళ్యాణం

(సుబ్రహ్మణ్య స్వామి మాహాత్మ్యం)
నటీనటులు: పద్మిని. రాగిణి. శివాజీగణేశన్, చంద్రబాబు, టి ఆర్. మహాలింగం.
దర్శకత్వం: టి. ఆర్. రామన్న సంగీతం: టి. చలపతిరావు
5-4-62 గురువారము నుండి
మ్యాట్నీతో ప్రారంభం
అశోక్ మనోహర్
హైదరాబాద్ సికింద్రాబాద్
ప్రతిరోజు 3 ఆటలు:— 3-15; 6-30, 9-30.
—వాణి విడుదల.

మావద్ద దొరకు గ్రంథములు
విఖ్యాత కవీశ్వరుడు, రాజకీయవేత్త, భక్తాగ్రేసరుడు
శ్రీమాన్ ఆత్మకూరి గోవిందాచార్య విరచిత
"గోవింద రామాయణము" నిర్వచనకావ్యము
ఎల్లరు చదివి ఆనందింపగల మృదు మధుర శైలి, భక్తిరసము
(1) గోవిందరామాయణము సీతాకళ్యాణము (బాలకాండ) (డెమ్మీసైజు 137 పేజీలు) } రూ. 3 మాత్రమే
(2) గోవిందరామాయణము సీతావియోగము (ఉత్తరకాండ) (డెమ్మీసైజు 129 పేజీలు) } రూ. 3 మాత్రమే
భవాని భట్టాచార్య విరచిత
(3) సోమెనీ హంగర్సు- నవల (తెలుగు అనువాదము) డెమ్మీసైజు 811 పేజీలు (పోస్టేజి వేరే) } రూ. 2-00
చైతన్యవంతమైన మహాయుగంలో తెలుగువారి సాంఘిక జీవితానికి ప్రతిబింబం
శ్రీ పోరంకి దక్షిణామూర్తి: (నవల) నివేదన } రూ. 2-00
మేనేజరు,
గోలకొండ పత్రిక
అమీర్‌బాగ్‌రోడ్, హైదరాబాద్.

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publication Ltd. Golkonda Printing Press Hyderabad A. P.

నగర వార్తలు

రక్షణమంత్రి కార్యక్రమాలపై ప్రత్యేక రేడియో నివేదిక

హైదరాబాదులోని చాంద్రాయనగుట్ట లైసెన్సువద్ద నెలకొల్పబడిన రక్షణశాఖ ఎలక్ట్రానిక్స్ పరిశోధన కేంద్రానికి భారత రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ ప్రారంభోత్సవం చేస్తారు. ఆ ప్రారంభోత్సవ విశేషాలు, హకీంపేటలో జరిగే వైమానిక దళ దినోత్సవ విశేషాలపై ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం ఆంగ్లంలో ఒక రేడియో నివేదికను ఏప్రిల్ 2వ తేదీ సోమవారం సాయంత్రం 6 గంటల 40 నిమిషములకు హైదరాబాదు "ఏ" [రాయుడు జంగ్లీ పాగల్ లేకూబ్] నుంచి ప్రసారంచేస్తుంది.

ఉపాధ్యాయ శిక్షణ పొందని మెట్రిక్యులేట్లు

జీతాలు పెంచుతూ ప్రభుత్వ ఉత్తర్వు

హైదరాబాదు, ఏప్రిల్ 1

మెట్రిక్యులేషన్. హయ్యర్ సెకండరీ స్కూలులోని 12వ తరగతి (మల్టీ పర్పస్) ఏ. యు సి. పరీక్షలలో ఉత్తీర్ణులయి ఉపాధ్యాయ శిక్షణపొందకుండా రూ. 35-65 జీతాల స్కేళ్ళలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను గత అక్టోబరు 1వ తేదీనుంచి 3, 4 యింక్రిమెంట్లు పొందడానికి అర్హులుగా పేర్కొన్నట్లు రాష్ట్ర విద్యాశాఖ తాజాగా విడుదలచేసిన ఉత్తర్వుల ద్వారా తెలుస్తున్నది.

రూ. 30-45 జీతాల శ్రేణిలో వున్న ఉపాధ్యాయ ఖాళీ స్థానాలలో మెట్రిక్యులేషన్ పరీక్షలో ఉత్తీర్ణులైన వారిని నియమించాలని ప్రభుత్వ ఉత్తర్వు లో సూచించబడినది.

ఈ ఉత్తర్వుల క్రిందకు చేరకుండా రూ. 30-45 జీతాల స్కేళ్ళలో పని చేసే ఉపాధ్యాయులు పదవీ విరమణ చేసినా బదిలీపొందినా ఆ తరగతికి చెందిన ఉద్యోగాలు రద్దు కాగలవని ట్రెయినింగు పొందకుండా మెట్రిక్యులేషన్ పరీక్షలో ఉత్తీర్ణులయి ఉపాధ్యాయ వృత్తి స్వీకరించినవారు రూ. 30-45 లేక రూ. 30-60 జీతాల స్కేలుపై పనిచేసే పక్షంలో వారు ప్రతిసంవత్సరం లభించే వార్షిక ఇంక్రిమెంటు పొందడానికి అర్హత గలిగి వుండాలని ఉత్తర్వులలో వివరించబడినది. తెలంగాణాలో వున్న తక్కువ గ్రేడ్ ఉపాధ్యాయ పదవులలో మూడవవంతు ఉద్యోగాలను రూ 150-300 జీతపు స్కేలుపై సెలెక్షన్ గ్రేడ్‌కు 1930 డిసెంబరు 15 నుంచి మార్పుచేయాలని దానిలో తెలుపబడినది. అదేకాకుండా ఏ పాఠశాలలో సెకండరీ హయ్యర్ గ్రేడ్‌లకు చెందిన ఉపాధ్యాయుల సంఖ్య 2: 3 నిష్పత్తికి మించి నుండరాదని అలాంటి పాఠశాలలో కనీసం ఒక సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడు తప్పక నియమితుడయి వుండాలని ఉత్తర్వులో స్పష్టీకరించబడినది.

శ్రీమతి విజయ లక్ష్మి పండిట్ న్యూయార్కు రాక

న్యూయార్క్, ఏప్రిల్ 1

శ్రీమతి విజయ లక్ష్మి పండిట్ న్యూఢిల్లీ నుండి విమానములో నిన్న యిచటికి చేరింది. అమెరికాలో ఉపన్యాసాలిచ్చేందుకై ఆమె యిచటికి వచ్చింది. ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూకు అస్వస్థతగా నున్నందున యిష్టంలేనప్పటికీ ముందుమాట యిచ్చినందున రావాల్సివచ్చిందని శ్రీమతి విజయలక్ష్మి విలేఖరులతో అన్నది.

"శ్రీ నెహ్రూ యెన్నికలతర్వాత మిక్కిలి అలసిపోయారు. 1947 లో స్వాతంత్ర్యం లభించినప్పటి నుండి వారికి ఒక్కరోజుకూడ విశ్రాంతిలేదు. విదేశాలకు వెళ్ళినప్పుడు విశ్రామం లభిస్తుందని ఆయన అంటుంటారు. ఆయన యిప్పటికీ మిక్కిలిశ్రమిస్తారు. వారికి స్వల్పమైన జలుబు చేసింది" అని శ్రీమతి విజయలక్ష్మి తెలిపింది.

శ్రీమతి విజయలక్ష్మి ఏప్రిల్ 5 న మన్ హాట్టన్ హోటల్‌లో ఏప్రిల్ 10 న కేంబ్రిడ్జి వెల్లెస్లీ కళాశాలలో ఏప్రిల్ 18 న పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయంలో ఉపన్యసించి ఏప్రిల్ 20 న స్వదేశానికి తిరిగి వెళ్తుంది.

.....

జూకల్లులో ఘర్షణ

ఆర్గురికి గాయాలు

(మా విలేఖరి)

నిజామాబాదు, ఏప్రిల్ 1

ఈ మధ్య మద్దునూరు శాలూ శాలోనున్న జూకల్ గ్రామములో రెండు ముఠాలమధ్య ఘర్షణ జరిగి దాదాపు ఆరుగురు గాయపడ్డారు. వీరిని విమ్కుందాలోనున్న ఆస్పత్రిలో చేర్చబడ్డారు. పోలీసు వెళ్ళి పరిస్థితులను అదుపులో పెట్టి 12 మందిని కస్టడిలో తీసుకున్నారని తెలుస్తున్నది.

జాతీయ సమైక్యతకు రచనల ద్వారా కృషి

రచయితలకు ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

రచనల ద్వారా ఉదాత్తాశయాలను ప్రచారం చేస్తూ జాతీయ సమైక్యతకు దోహదం చేయాలని ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ భారతీయ రచయితలకు నేడు విజ్ఞప్తి చేశారు.

"జాతీయ సమైక్యతకు రచయిత పాత్ర" అను నంశంపై విజ్ఞాన భవనములో సాహిత్య అకాడమీ ఆధ్వర్యమున యేర్పాటు చేయబడిన ఒకరోజు గోష్ఠిని ఉపరాష్ట్రపతి ప్రారంభించారు.

అకాడమీ అధ్యక్షులు శ్రీ నెహ్రూ అస్వస్థులుగా నున్నందున డా॥ రాధాకృష్ణన్ ప్రారంభోత్సవం జరిపారు. నిన్న 1961 జాతీయ బహుమానాల నందిన రచయితలతోపాటు వివిధ భాషలకుచెందిన ప్రముఖ రచయితలు గోష్ఠిలో పాల్గొన్నారు.

డా॥ రాధాకృష్ణన్ కుల, మత భేదాలవల్ల కలుగు నష్టాలను వివరిస్తూ దేశంలో యింకా అట్టి భేదాలు రూపుమాయనందుకు విచారం వెలిబుచ్చారు. జాతీయ విచ్ఛిత్తికి మూలబీజాలు మనలోనే యున్నాయి. మనము మన ప్రవృత్తిని మార్చుకోనంతవరకు కుల, మత భేదాలు సమయవని డా॥ రాధాకృష్ణన్ అన్నారు

ప్రజల ప్రవృత్తిని అధునాతన పరిస్థితుల కనుగుణ్యంగా మార్చుటలో రచయితలు తమ పాత్రను సమర్థవంతంగా నిర్వహించాలని డా॥ రాధాకృష్ణన్ కోరారు రచయితలు తమ రచనలలో ఉదాత్తాశయాలను పొందుపరచినయెడల ప్రజలలో ఐక్యతాభావాన్ని పెంపొందించగలవని ఆయనఅన్నారు

"కులప్రాముఖ్యము గతంలో ఏమైనప్పటికి యిపుడు మాత్రం ప్రాధాన్యమును కోల్పోయింది. మొదటి నుంచి అన్నివర్గాలు, మతాలకుచెందిన వారు దీనిని వ్యతిరేకించారు. ప్రపంచంలో మొదట ఒకే కులముండింది. ఇపుడు మనం తిరిగి అందుకెళ్ళించాలి. మానవుల్లో నీతివల్ల ఉచ్చనీచస్థితులుండాలి. కాని కులాలవల్ల కాదు. కుల విభేదం సాంఘికరంగంనుండి రాజకీయ రంగంలోకి అడుగుపెట్టింది. రాజకీయాలను కుల విభేదాలకు దూరం చేయాలి మతంపట్ల విశాల దృక్పథాన్ని అవలంబించాలి. మత అల్పసంఖ్యాకుల పట్ల అసహనము, విద్వేషము, వారి నణగద్రొక్కు యత్నం మన సంప్రదాయం కాదు" అని డా॥ రాధాకృష్ణన్ అన్నారు.

కొన్ని ప్రాంతాలలో కుల, మత, భాషా విభేదాలు బాగా పనిచేసినవని మొన్నటి యెన్నికలు ఋజువు పరచాయి. మన దేశాన్ని అధునాతన వాగరిక దేశంగా అభివృద్ధి పరచుటకు అట్టి విభేదాలను రూపుమాపాలని ఉపరాష్ట్రపతి అన్నారు.

సాహిత్య అకాడమీ భాషా విభేదాలను రూపుమాపుటకుచేసిన కృషిని ప్రశంసిస్తూ భాషా విభేదాలు రానురాను రూపుమాయగలవని. కాని యితర విభేదాలు యింకా యథాతథంగా వున్నవని ఉపరాష్ట్రపతి చెప్పారు. ...—

భారతీయ టీ త్రాగుటకు ప్రోత్సాహం

ఎడింబరోలో ఉద్యమం

లండన్, ఏప్రిల్ 1

బ్రిటన్‌లోముఖ్యంగా స్కాట్లాండ్ దక్షిణఇంగ్లండ్‌లలో భారతీయతేయాకునుఎక్కువగా వాడడాన్ని ప్రోత్సహించే ఉద్యమాన్ని పౌ- 1,00,000 ఖర్చుతో ఎడింబరోలో ఇండియన్ టీబోర్డు ప్రారంభించినది- శామవ్వెల్తు దేశాలలో ఇటువంటి కార్యక్రమాలన్నింటిలో ఇదే పెద్దది- భారతీయ తేయాకు పరిశ్రమ అంతటి తరపువారు ఈ కార్యక్రమం జరుగుతున్నది-

ఇంగ్లండులో కంటే స్కాట్లాండ్‌లో టీ వాడకం తక్కువ కనుక స్కాట్లాండులోని యువకులు టీని ఎక్కువగా కాఫీగేట్టు ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు- ప్రచారమూ,ప్రదర్శనలూ జరుగుతవి- కొంతమంది భారతీయ బాలికలతో సంచార సమాచార శకటాలు సంవత్సరం పొడవునా స్కాట్లాండు, దక్షిణ ఇంగ్లండ్‌లలో పర్యటిస్తవి.

స్కాట్లాండ్‌లో ఈ ప్రచార విభాగానికి కుమారి సుభద్ర శిక్షా అధిపతిగా వ్యవహరిస్తారు- దక్షిణ ఇంగ్లండ్ ప్రచారవిభాగానికి కుమారి లజవంతి లభి అధిపతిగావ్యవహరిస్తారు ఒక్కొక్క పట్టణంలో ఒక్కొక్క కేంద్రం ఉంటుంది. అక్కడికి వెళ్ళే వారికి ఒకభారతీయ బాలిక కప్పులతో టీ ఇస్తుంది. పిల్లలకు సినిమాలు చూపిస్తారు.

డ్రైవర్ అవసరంలేని ట్రాక్టరు

బ్రిటన్ వ్యవసాయ శాస్త్రాలలో పనులన్నీ చేసే అవకాశం

లండన్, ఏప్రిల్ 1

వచ్చే పది సంవత్సరాలలో బ్రిటిష్ వ్యవసాయ దారుడు డ్రయివర్ అవసరంలేని ట్రాక్టర్‌ను ఉపయోగించే అవకాశాలు కనిపిస్తున్నవి- ట్రాక్టరే పనులన్నీ చేస్తుంది. ఏరోజు ఏమిచేయవలసినదీ నిర్ణయించడమే కర్షకుడు చేయవలసినపని. పనిఅయిన తర్వాత దానంతటదే షెడ్‌కు తిరిగి వస్తుంది. ట్రాక్టరు. వ్యవసాయ విధానములో రాగల ఈ మార్పులను హారోగేట్‌లో ఇటీవల జరిగిన వ్యవసాయ సమావేశములో సూచించారు.

పరే పది సంవత్సరాలయి ట్రాక్టరులో వచ్చే మార్పుల సంగతి ఆటుంచండి. యిప్పటి ట్రాక్టరును నడిపే డ్రయివర్ ట్రాక్టరుచేత పలురకాల పనులు చేయిస్తున్నాడు వ్యవసాయంలో.

హైడ్రాలిక్స్‌తో పనిచేసే ట్రాక్టర్లు చాలా ఉపయోగకరంగా ఉన్నవి- వ్యవసాయ పరికరాలు వాటంతటవే పనిచేస్తవి- పరికరాలు ట్రాక్టరుచే అమర్చి ఉంటవి- హార్స్ పవర్ మోటారులుంటవి-వాటినుంచి ఉత్పత్తి అయ్యే శక్తితో వ్యవసాయ పరికరాలు పనిచేస్తవి- ఇటువంటి మోటార్లు చాలా పనులకు ఉపయోగ పడుతున్నవి కనుక 20 హార్స్ పవర్ వరకూ బాటరీతో పనిచేయించే సంగతిని పరిశీలించడం అవసరము.

చిన్నచిన్న ఇంజన్లు

ఆయిల్ ఇంజన్‌ల ఖరీదును గత అయిదు సంవత్సరాలలో సగానికి సగం తగ్గించారు. ఇంకా తగ్గించడం సాధ్యం కావచ్చు.

ఇప్పటి ట్రాక్టరు ఇంకా యెక్కువగా వాడుకలోనికి రావలెనంటే కొన్నిమార్పులు జరగడమవసరము. పరికరాలను ట్రాక్టరు మధ్యలో అమర్చడంకంటే ముందుభాగంలో అమర్చడం పనికి వీలుగా ఉంటుంది.

దున్నడం, కోతలపనికే కాక ఇంకా చాలా వ్యవసాయ పనులకు ఉపయోగ పడుతున్నది ట్రాక్టరు- కనుక సమశీతల సౌకర్యాలుండే విధానమును ట్రాక్టరులో ఏర్పాటు చేస్తే చాలా ఉష్ణదేశాలలో ఇప్పటికంటే ఎక్కువగా వాడుకలోకి వస్తుంది ట్రాక్టరు- ఖరీదుకొంచెం ఎక్కువయితే కావచ్చు కాని సమశీతల సౌకర్యాల విభాగమును ట్రాక్టరులో ఏర్పాటు చేయడం అసాధ్యం కాదు. ...—

పరిశ్రమలఅభివృద్ధికి సమితి ఉద్యమం

తీవ్రతరం చేయనున్నట్లు

అధికారుల వెల్లడి

న్యూయార్కు, ఏప్రిల్ 1

అభివృద్ధి చెందని దేశాలలో పరిశ్రమల అభివృద్ధిని ప్రోత్సహించుటకు ఐక్యరాజ్యసమితి ఉద్యమాన్ని తీవ్రతరం చేయనున్నదని సమితి అధికారులు వెల్లడించారు.

ఏప్రిల్ 8న సమావేశము కానున్న ఆర్థిక, సాంఘిక కౌన్సిల్ పారిశ్రామిక అభివృద్ధికి సమితి కమిష్నర్‌ను నియమించు విషయమైపరిశీలిస్తుందట పారిశ్రామికీకరణ విధానాలనువిస్తృతపరచు యితర అంశాలను గూడ కౌన్సిల్ పరిశీలిస్తుంది.

ఐక్యరాజ్యసమితి గత డిసెంబరులో చేసిన తీర్మానాన్ని అనుసరించి సెక్రటేరియట్ నిర్మించిని పెంచుటకుఅప్పుడే నియామకాలారంభమైనవి. — —

విజయవాడలో సర్వోదయ సమ్మేళనం

వచ్చేనెల ఆఖరువారంలో

హైదరాబాదు, ఏప్రిల్ 1

నాలుగవ ఆంధ్రప్రదేశ్ సర్వోదయ సమ్మేళనం విజయవాడలో వచ్చేనెల 26, 27, 28 తేదీలలో శ్రీ వి. రామచంద్రారెడ్డి (పోచంపల్లి) అధ్యక్షతన జరుగుతుంది. బీహార్ మాజీ గవర్నర్ శ్రీ ఆర్. ఆర్. దివాకర్ సమ్మేళనాన్ని ప్రారంభిస్తారు. ఈ సందర్భంలో రాష్ట్ర ఖాదీ నవనిర్మాణసంఘం ఆధ్వర్యాన ఖాదీ గ్రామపారిశ్రామిక వస్తు ప్రదర్శనం వచ్చేనెల 18 నుంచి 50 తేదీవరకు నిర్వహించబడుతుంది. ఈ ప్రదర్శనం సాగేరోజులలో సాంస్కృతిక వినోద కార్యక్రమాలు యేర్పాటు చేయబడుతాయి రాష్ట్రంలోని ఖాదీ, నిర్మాణ కార్యక్రమసంస్థలకు చెందిన ప్రతినిధులు యీ సదస్సులో పాల్గొంటూరని అంచనా వేయబడుచున్నది.

రేపాల గ్రామంలో వైజ్ఞానిక మహా సభలు, ప్రదర్శనలు

రేపాల, ఏప్రిల్ 1

నల్లగొండ జిల్లా, హుజూర్‌నగర్ తాలుకా, మునగాల పరగణాలలోని ఒక పల్లెటూరు రేపాల ఇక్కడ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఉత్సవాలు ప్రతిసంవత్సరం ఫాల్గుణశుద్ధ దశమినుండి పదిరోజుల పాటు జరుగుతాయి. వీటిని గ్రామస్తులు ఒక కమిటిగా ఏర్పడి దేవాలయ ధర్మకర్తగారితోడ్పాటుతో నిర్వహిస్తూవున్నారు ఈ ఉత్సవాలకు చుట్టుప్రక్కల నుండి ప్రతిరోజు వేలాది యాత్రికులు వస్తూవుంటారు.

ఇందరు ప్రజలు హాజరయ్యే యీ అవకాశాన్ని సద్వినియోగపరిచే ఉద్దేశ్యంతో స్థానిక గ్రామ వెలుగు నాట్యమండలి వారు ఉత్సవాలు జరిగే పదిరోజులు వైజ్ఞానిక మహాసభలు, ప్రదర్శనలు ఏర్పాటుచేసి గత 5 సంవత్సరాలనుంచి వివిధ ప్రాంతాల నుండి ప్రముఖులను ఆహ్వానించి రాజకీయాలు, పౌరధర్మాలు, సహకారం, ప్రజాశాక్తులు, వ్యవసాయం, పశుపెంపకం విశేంద్రీకరణ విధానం, నాటకరంగంమొదలైన అనేక విషయాలపై వారి ఉపన్యాసములు, వివిధ సమాజాల వారిచే సంగీత, నృత్య, నాటక ప్రదర్శనలు, హరికథలు బుర్రకథలు, ఇతరవినోద కార్యక్రమాలను ఉచిత ప్రవేశపద్ధతిలో నిర్వహిస్తూ వున్నారు.

ఈ సంవత్సరం ఈ కార్యక్రమాలకు సమాచార, న్యాయశాఖామాత్యులు శ్రీ పి. వి. నరసింహారావు జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ జి. యస్. రెడ్డి శాసనసభ్యులు శ్రీ ఎ. వాసుదేవరావు, పార్లమెంటు సభ్యులు శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ, ఆంధ్రప్రదేశ్ నాట్యసంఘం నిర్వాహక కార్యదర్శి శ్రీ ఎ. ఆర్. కృష్ణ మొదలైన ప్రముఖులు విచ్చేసి కళలను పోషించడంలో ప్రజలబాధ్యతలను, సాంస్కృతిక రంగంలో గ్రామాల్లో జరుగవలసిన అభివృద్ధిని వివరించారు.

విద్యలోనూ, ఇతర సౌకర్యాల్లోనూ ఎంతో వెనుకబడివున్న ఇక్కడి గ్రామవెలుగులు వినాలనే ఆసక్తితో ప్రారంభించిన ఈ కార్యక్రమాలు వారికి, ఇతరసమాజాల వారికి, చుట్టుప్రక్కలనున్న ప్రజలకు ఎంతో ఉపయోగపడ్డాయి. ఈ మహాసభలు, ప్రదర్శనల కార్యక్రమాలకు ప్రజలు తండోపతండలుగా విచ్చేస్తున్నారు. వివిధ గ్రామాల్లో ఎన్నో నాటక సమాజాలు కొత్తగా ఏర్పడి ప్రదర్శనలిస్తున్నాయి.

గత 5 సంవత్సరాల్లో యీకార్యక్రమాల్లో స్థానిక పరగణా ప్రముఖులేగాక శ్రీ టి. యల్. కాంతారావు, వేణుమాధవ్. కె. వి. భూపాలరావు, పి. వి. వి. ఆర్. ప్రసాద్, న్యాయపతి రాఘవరావు, యం. యస్. రాజలింగం, కొప్పరపు రోజనీదేవి, తురగా కృష్ణమోహన్‌రావు, యం. సీతారామానుజాచార్యులు, వి యస్. రమాదేవి, మంత్రి శ్రీనివాసరావు, రుద్రదేవ్ మొదలైన ప్రముఖరాజకీయ వేత్తలు, కళాకారులు, అధికార అనధికార ప్రముఖులు పాల్గొన్నారు.

గ్రామవెలుగు నాట్యమండలి నిర్వహించే యీ కార్యక్రమాలు దిగ్విజయంగా జరగడానికి సూర్యాపేట జనకళామండలి తోడ్పడుతున్నది.

ఈ సంవత్సరం కార్యక్రమాలకు విద్యుచ్ఛక్తి శాఖవారు దేవాలయానికి కూడా విద్యుచ్ఛక్తిని అందజేయడం వల్లఉత్సవాలకు ఒక కొత్తశోభచేకూరింది. (ఒవి)

హరిజన-నిమ్నజాతి విద్యార్థులకు ఆర్థిక సహాయం

రాష్ట్ర ముఖ్యమంత్రికి శ్రీ గౌతులచ్చన్న విజ్ఞప్తి

హైదరాబాదు, ఏప్రిల్ 1

హరిజన నిమ్నజాతులకు చెందిన విద్యార్థుల సౌకర్యార్థం రు 5 లక్షలు మొత్తాన్ని మంజూరుచేసి దానిని సాంఘిక సంక్షేమ సంచాలకుని స్వాధీనములో వుంచుటకై రాష్ట్రఆర్థికవిద్యాశాఖలతో సంప్రదించి తగుఏర్పాట్లు చేయవలసిందని రాష్ట్ర వెనుకబడ్డతరగతుల సంఘ అధ్యక్షులుముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డికి మొన్న విజ్ఞప్తి చేశారు.

గత నవంబరులో వెనుకబడ్డ తరగతులకు చెందిన విద్యార్థుల విద్యా సహాయం నిమిత్తం రు 20 లక్షలు సహాయ మర్థించగా 1962 సంవత్సరానికి రూ. 12 లక్షలు మాత్రమే ప్రభుత్వం నుంచి సహాయం లభించిందని ఈ మొత్తం ఆర్థిక సహాయం కోరిన హరిజన. నిమ్నజాతి విద్యార్థులందరికీ చాలలేదని 6 వందలు హరిజన విద్యార్థులు 11500 మంది నిమ్నజాతులకు చెందిన విద్యార్థులు పంపిన దరఖాస్తులు ఇంకా అపరిష్కృతంగా నిలిచి వున్నాయని శ్రీ లచ్చన్న తమ విజ్ఞప్తిలో పేర్కొన్నారు.

'ఎసో'గా 'స్టాన్‌వాక్' అవతరణ

జెర్సీకంపెనీ సంపూర్ణాధిపత్యాన ఏప్రిల్ 1 నుండి పునర్నిర్మాణం

(మా. వి.)

హైదరాబాద్, ఏప్రిల్ 1

జెర్సీ, మోబిల్ కంపెనీల సంయుక్త నిర్వహణ క్రింద స్టాన్‌వాక్ కంపెనీగా వ్యవహరిస్తూఉన్న సంస్థ 1961 నవంబరులో తీసుకున్న నిర్ణయము ప్రకారము న్యూజెర్సీలోని స్టాండర్డు ఆయిల్ కంపెనీ సంపూర్ణాధిపత్యము క్రింద 1962 మార్చి 31 న ఎసో స్టాండర్డు ఈస్టర్న్ సంస్థగా రూపొందినెటమండి నూతన వ్యవస్థారూపంలో పని ప్రారంభించింది.

అంతర్జాతీయ మవ్యవస్థిత నూనె వ్యాపార సంస్థలలో ఎసో ప్రథమ స్థానం ఆక్రమిస్తూ 800 మిలియన్ ప్రజలు నివసిస్తున్న ప్రాంతాలలో తన వ్యాపారాన్ని నిర్వహిస్తూ వ్యాపార వ్యవహారాలలో ప్రపంచమందు ద్వితీయ స్థానాన్నాక్రమించింది. ఈ సంస్థలో మొత్తం 25800 మంది పని చేస్తున్నారు. వీరిలో 800 మంది మాత్రం న్యూయార్కులో ఉంటారు. ఇండియాలో ఎసో సంస్థలో పని చేస్తున్న 5489 మందిలోనూ 5481 మంది భారతీయులే ఉన్నారు.

నూతనముగా రూపొందినటి నుండి క్రొత్తగా వ్యాపారం ప్రారంభించిన ఎసో జిల్లా మేనేజర్ ఎం. కె. అలెగ్జాండర్ యీవేళ విలేఖరుల గోష్ఠిలో నూతన సంస్థ వివరాలు అందజేశారు. గోష్ఠిలో జిల్లా అసిస్టెంట్ మేనేజర్ జి. కె. ప్రభుదాసు కూడా పాల్గొన్నారు. ఎసోద్వారా వ్యాపార విస్తృతికి కృషి కేంద్రీకరించడమే అవకాశాలన్ని వీరు పేర్కొన్నారు స్టాన్‌వాక్ సంస్థ ఎసోగా రూపొందడం వల్ల వ్యాపార వ్యవహారములలోగాని, నిబంధి వ్యవహారములలోగాని ఏమీ మార్పులు లేవని వీరు తెలియజేశారు. డీలర్లకుఅధిక వ్యాపారం, అదనపు సౌకర్యాలు సమకూర్చుతూ ఎసో సేవ చేయగలదని పేర్కొన్నారు.

ఎసో సంస్థ యిప్పుడు రోజుకు 2 లక్షల 4 వేల బారల్స్ నూనె వ్యాపారం నిర్వహిస్తున్నట్లు జిల్లా మేనేజర్ అలెగ్జాండర్ తెలిపారు ఎసో సంస్థ బొంబాయిలో ఒక నూనె శుద్ధి కర్మాగారాన్ని నిర్వహిస్తున్నది. ఈ యేడాది ఫిబ్రవరి నుండి యీ బొంబాయి కర్మాగారంలో అంకలేశ్వర్ నుండి నూనె శుద్ధిపరుపబడుతున్నదికూడా.

ఇండియా, బర్మా, సిలోనులకు సంబంధించి ఎసో కేంద్ర కార్యాలయము బొంబాయిలో ఉన్నదని జిల్లా మేనేజర్ అలెగ్జాండర్ తెలుపుతూ ఎసో పేరెంట్ సంస్థ అయిన స్టాండర్డు ఆయిల్ కంపెనీ (జెర్సీ)కి 2వ దేశాలలో 58 శుద్ధి కర్మాగారాలున్నాయనీ ప్రపంచపు నూనెవ్యాపారంలో 16 శాతం అమ్మకం, 14 శాతం శుద్ధికరణం, 11 శాతం ఉత్పత్తి జెర్సీ కంపెనీ ద్వారానే సాగుతున్నాయని వివరించారు. ఈ సంస్థకు సొంత నూనె రవాణా నౌకాదళం ఉన్నదని కూడా అలెగ్జాండర్ వివరించారు.

జెర్సీ సంస్థ పరిశోధన ఇంజనీరింగ్ వ్యవహారాలలో కూడా ప్రసిద్ధ చూపుతూ 1961 లో యిందుకై 70 మిలియను డాలర్లవరకూ ఖర్చుచేసినట్లు తెలుపబడింది.

నూతనముగా రూపొందిన ఎసో స్టాండర్డు యీస్టర్న్ సంస్థ అధ్యక్షుడుగా కె. వి. పికరింగ్, జనరల్ మేనేజర్‌గా కె. డబ్ల్యు. సింక్లేర్, మార్కెటింగ్ వ్యవహారాల అసిస్టెంటు జనరల్ మేనేజర్‌గా సి. వి. ధామస్, శుద్ధికరణ వ్యవహారాల అసిస్టెంట్ జనరల్ మేనేజర్‌గా కె. సి. హోవర్డు, ఉత్పత్తి వ్యవహారాల అసిస్టెంట్ జనరల్ మేనేజర్‌గా ఆర్. సి. ప్రో వ్యవహరిస్తున్నారు.

క్యూబాతో ఈక్వెడార్ సంబంధాలు

త్రెంచుకొనుటకు ఈక్వెడార్ నిర్ణయం

ఈక్వెడార్, ఏప్రిల్ 1

క్యూబాతో సంబంధాలు త్రెంచుకొనుటకు ఈక్వెడార్ ప్రభుత్వం నిర్ణయించిందని యిచటి క్యూబా రాయబారికి గత రాత్రి తెలియజేయబడింది.

అమెరికన్ వనితచే భరతనాట్య ప్రదర్శనాలు

న్యూయార్కునుంచి టెలివిజన్‌లో

న్యూయార్కు, ఏప్రిల్ 1

ఇండియాలో మూడు సంవత్సరాలు నాట్యం నేర్చుకొన్న ఒక అమెరికన్ యువతి టెలివిజన్‌లో "ఆసియా అమోఘ సంస్కృతులమీద" నాలుగు నృత్య ప్రదర్శనాలిస్తుంది.

ఆమె అసలు పేరు మిస్ ఇవెత్ మెట్టెల్; కాని. నాట్యకత్తెగా ఇండియా నీలా అని పేరుపెట్టుకొన్నది. ఏప్రిల్ 2 వ తేదీ సోమవారంనుంచి సాయంత్రం 8 నుంచి 8-30 వరకు టెలివిజన్‌లో ఈ నాట్యాలన్యూయార్కునుంచి బ్రాడ్‌కాస్టుచేస్తారు.

"ఆసియా మహా సంస్కృతులు" అనే కార్యక్రమాలను వారం వారం డాక్టర్ జైమన్ కుల్లిన్ నిర్వహిస్తుంటారు. ఆయన బ్యూక్లిన్ కాలేజీలో చరిత్రాచార్యుడు. ఇండియా సంస్కృతిలోని వివిధ అంశాలను గురించి ఎనిమిది బ్రాడ్‌కాస్టులు చేస్తారు.

మిస్ మెట్టెల్ ఫోర్డు ఫౌండేషన్ గ్రాంటు ననుసరించి మద్రాసులో నాట్యం నేర్చుకొన్నది. 1960 జూలైలో మద్రాసులోనే తొలి నాట్య ప్రదర్శనం ఇచ్చింది. ఫోర్డు గ్రాంటుక్రింద ఉండవలసిన మూడు సంవత్సరాలే కాక ఆపైన మరొక ఎనిమిది నెలలుకూడా ఇండియాలో ఉండి,మద్రాసులోను, మరొకవీడునగరాలలోనుకలిపి 18ప్రదర్శనాలిచ్చింది

వసంతకాలపు చిగురాకులతో బంగారువన్నె దారాలతో కుట్టినట్టుగా ఒక మద్రాసు దర్జీ తయారుచేసి ఇచ్చిన దుస్తులు ధరించి ఆమె వాలుగు నాట్యాలు ప్రదర్శిస్తుంది.

ఈ కార్యక్రమాలలో మార్చి 5 వ తేదీన "ఇండియా ఉపఖండం", మార్చి 12, 19 తేదీలలో"ఇండియాలో పశ్చాత్త్వేషణ" మార్చి 26 న "ఇండియాలో వివిధ విషయాలకు యథాస్థానం" "అనే విషయాలమీద టెలివిజన్ బ్రాడ్‌కాస్టులు చేయబడ్డాయి.

తక్కిన కార్యక్రమాలు ఇవి: "ఇండియా: దండెత్తిన రాజులు ఆశించిన దేశం" (ఏప్రిల్ 9); "ఇండియా: గాంధీవాణి" (ఏప్రిల్ 9); "నూతన భారతావని, భావి భారతావని" (మే 7).

నేటి రాత్రి
గణేశ్ ప్రసాద్ మూవీస్
ఖడ్గ వీరుడు
(తెలుగు)